# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ | సంపుటి 02, | సంచిక 220, | పేజీలు -06 | ఆదివారం - 20 - జూలై - 2025 | వెల రూ.2/-


## ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్

# పవర్ హౌస్ ఐసీఏఐ

### 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ లక్ష్యం

ఏపీ ఆర్థికాభివృద్ధిలో సీఏలు భాగస్వామ్యం కావాలి

జనవరిలో అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్ వస్తోంది

ఐసీఏఐ 'స్ఫూర్తి' మెగా కాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ప్రసంగం




అమరావతి: ది ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిది. ఐసీఏఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ నవ్యోత్సాహంతో ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్ గా ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసీఏఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన 'స్ఫూర్తి' పేరుతో నిర్వహించిన మెగా సీఏ విద్యార్థుల సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఐసీఏఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసీఏఐ ద్వారా 10 లక్షల మందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతియేటా 2 లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసీఏఐ.




**సీఏ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య**

భారతదేశం గర్వించదగిన ఐసీఏఐ కుటుంబ సభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ గా

## శ్రీశైలం ప్రాజెక్టుకు మళ్లీ పెరిగిన వరద




- ఎగువన కురుస్తున్న వర్షాలతో నిండుగా ప్రవహిస్తున్న కృష్ణానది
- జూరాల 15 గేట్లు ఎత్తివేత
- శ్రీశైలం ప్రస్తుత నీటిమట్టం 881.60 అడుగులు

### మాతో ఆటలు వద్దు.. బ్రిక్స్ కూటమిని

## మరోసారి హెచ్చరించిన ట్రంప్



- డాలర్ ప్రపంచ ఆధిపత్యాన్ని సంరక్షించడమే తన లక్ష్యమని వెల్లడి యూఎస్‌లో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్
- కరెన్సీని సృష్టించడానికి అనుమతించమన్న ట్రంప్




## ముమ్ముందు ఏం జరగనుందో చూద్దాం...

### లోకేశ్ కు ధన్యవాదాలు తెలిపిన ఆనంద్ మహీంద్రా

- కొత్త ట్రక్కుల యాడ్ ను నిన్న సోషల్ మీడియాలో పంచుకున్న ఆనంద్ మహీంద్రా
- ఆనంద్ మహీంద్రా తెలుగులో చేసిన ట్వీట్ ను రీట్వీట్ చేసిన లోకేశ్



### ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని

## పరిశీలించిన చంద్రబాబు

ట్రీట్ చేసిన నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారని అధికారులను అడిగారు

. రీసైక్లింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలి

తిరుపతి సహా 40 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్పష్టం




## జగన్ పై తీవ్ర విమర్శలు గుప్పించిన సోము వీర్రాజు

అధికారుల అంతు చూస్తామని జగన్ బెదిరిస్తున్నారన్న వీర్రాజు

వైసీపీ నేతలు జైళ్లకు ఎందుకు వెళుతున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు

2029లో కూడా కూటమే అధికారంలోకి వస్తుందని ధీమా




### ఇండియా కూటమికి షాక్..

## బయటకు వచ్చేసిన ఆప్

ఆన్‌లైన్‌లో సమావేశం కానున్న ఇండియా కూటమి నేతలు

పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలపై చర్చ

కూటమిని ఐక్యంగా ఉంచడంలో కాంగ్రెస్ విఫలమైందన్న ఆప్

బీహార్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తామన్న ఆప్

## దౌత్య విభేదాల తర్వాత.. తొలిసారి మాల్దీవులకు ప్రధాని మోదీ




జులై 23 నుంచి 26 వరకు యూకే , మాల్దీవుల్లో పర్యటన

గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు

మోదీ లేకపోతే.. 150 సీట్లు కూడా గెలిచేవాళ్లం కాదు: భాజపా ఎంపీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారంలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జులై 23 నుంచి 26 వరకు యూకే , మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన

## నాడు జన్మభూమి...

# నేడు పీ4...

### మార్గదర్శులకు విందు... మనసు విప్పి మాట్లాడిన సీఎం చంద్రబాబు

అమరావతి: ముఖ్యమంత్రిగా ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా... జీరో పావర్టీ పీ4 కార్యక్రమం తన మనసుకు దగ్గరగా ఉన్న కార్యక్రమమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా పేదలకు





## అదే లక్ష్యంగా..

మార్గదర్శుల అభిప్రాయాలను అడిగి

పీ4 కార్యక్రమం కోసం పిలుపు ఇచ్చిన సీఎం చంద్రబాబు

పేదలకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన మార్గదర్శులు

వారితో మనసువిప్పి మాట్లాడిన సీఎం


వివరాలు 2లో..


సాయం చేసేందుకు ముందుకు వచ్చిన మార్గదర్శులకు క్యాంప్ కార్యాలయంలో సీఎం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో చంద్రబాబు మనసు విప్పి మాట్లాడారు. పీ-4 కార్యక్రమంపై తన ఆలోచనలను.. తాను పెట్టుకున్న లక్ష్యాలను పంచుకున్నారు. పీ4పై తెలుసుకున్నారు. "సంపన్నులు సాయం చేస్తే.. పేదరికం తగ్గుతుంది. ఈ ఏడాది ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల మంది బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలనేది నా సంకల్పం. ఇందుకు సంపన్నులు, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలి. అంబేద్కర్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎంతోమందిని




### పదవుల కోసం మాత్రం

## పార్టీ మారలేదు

బీఆర్ఎస్ నుంచి బయటకు రావడానికి కారణాలున్నాయి: ఈటల రాజేందర్

కేసీఆర్‌కు మోహమాటం లేకుండా నా నిర్ణయాలు చెప్పేవాడినన్న ఈటల

తన ఓటమికి చాలామంది కుట్రలు చేశారన్న ఈటల రాజేందర్

## జై తెలంగాణ అనని సీఎం పాలనలో మహనీయులకు అవమానాలు జరుగుతున్నాయి

### గంభీరావుపేటలో జయశంకర్ విగ్రహ గద్దె కూల్చివేత




అనుమతులు లేవంటూ కూల్చివేసిన అధికారులు

గద్దెను కూల్చివేయడం దారుణమన్న కవిత




### శ్రీవారి బ్రహ్మోత్సవాలకు

## ఇస్రో సేవలు

బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల ప్రణాళికల రూపకల్పనలో ఇస్రో సేవలను వినియోగించుకునే యోచనలో టీటీడీ

కొన్నేళ్లుగా ముఖ్య వాహన సేవల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్యను సుమారుగా లెక్కిస్తోన్న టీటీడీ

# పదవుల కోసం మాత్రం పార్టీ మారలేదు

హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి తాను బయటకు రావడానికి అనేక కారణాలు ఉన్నాయని, అయితే పదవుల కోసం మాత్రం పార్టీ మారలేదని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శామీర్‌పేటలో హుజూరాబాద్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హుజూరాబాద్ త్యాగాలకు అడ్డా అని కొనియాడారు. హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి అనేక పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు తన అభిప్రాయాలను కేసీఆర్‌కు మొహమాటం లేకుండా చెప్పేవాడినని తెలిపారు. తాను అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని అన్నారు. తాను బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో హుజూరాబాద్ ఆత్మగౌరవం నిలబడిందని ఆయన వ్యాఖ్యానించారు. హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమికి చాలామంది కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో తాను అడుగు పెట్టని గ్రామాలు లేవని అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వార్డు సభ్యులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాను పోరాటాలు చేయకుంటే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారా అని ఆయన ప్రశ్నించారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఇస్రో సేవలు

తిరుపతి: శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల ప్రణాళికల రూపకల్పనలో ఇస్రో సేవలను వినియోగించుకునేందుకు టీటీడీ రెడీ అవుతోంది. కొన్నేళ్లుగా ముఖ్య వాహన సేవల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్యను టీటీడీ సుమారుగా లెక్కిస్తోంది. అయితే, సెప్టెంబర్ 24న ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే గరుడోత్సవం రోజున మాడవీధులు, బయట ఎంతమంది భక్తులు శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉందన్నది అత్యాధునిక శాటిలైట్ల ద్వారా గుర్తించి, సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తద్వారా తగిన ఏర్పాట్లు చేసే వీలు కలుగుతుందని టీటీడీ అధికారులు భావిస్తున్నారు.

# జై తెలంగాణ అనని సీఎం పాలనలో మహనీయులకు అవమానాలు జరుగుతున్నాయి

హైదరాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ గద్దెను అధికారులు కూల్చేశారు. నమాజ్ చెరువు కట్ట శివారులో విగ్రహ ఏర్పాటు పనులకు ఎలాంటి పర్మిషన్లు లేవంటూ ఇరిగేషన్ శాఖ అధికారులు గద్దెను జేసీబీతో నేలమట్టం చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని చెప్పారు. నమాజ్ చెరువు కట్టపై ఆయన విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను కూల్చివేయడం దారుణమని అన్నారు. జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి పాలనలో తెలంగాణ మహనీయులకు ఇలాంటి అవమానాలు జరగడం మనసును కలచి వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటుకు అనుమతిని ఇవ్వాలని... గద్దెను నిర్దాక్షిణ్యంగా కూల్చి వేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఇండియా కూటమికి షాక్..

# బయటకు వచ్చేసిన ఆప్

ఢిల్లీ: ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు మరో షాక్ తగిలింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు లేవనెత్తాల్సిన అంశాలపై నేడు ఇండియా కూటమి సమావేశం కానున్న వేళ ఆమ్ ఆద్మీ పార్టీ సంచలన ప్రకటన చేసింది. ఇండియా కూటమి నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. అలాగే, కూటమి సమావేశానికి తాము హాజరు కాబోవడం లేదని తృణమూల్ కాంగ్రెస్ ఇది వరకు ప్రకటించింది. పార్టీ జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాత్రం నేటి ఆన్‌లైన్ మీటింగ్‌కు హాజరవుతారని తెలిపింది. ఇండియా కూటమి ఐక్యంగా ఉండటంలో విఫలమైందని ఆరోపిస్తూ కూటమి నుంచి తప్పుకుంటున్నట్టు నిన్న ఆప్ ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ప్రకటించారు. ఇండియా కూటమితో పొత్తు కేవలం లోక్‌సభ ఎన్నికల వరకేనని పేర్కొన్నారు. ఢిల్లీ, హర్యానా ఎన్నికల్లో తాము ఒంటరిగా పోటీచేసినట్టు గుర్తుచేశారు. బీహార్ ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీచేస్తామన్నారు. ఉప ఎన్నికల్లోనూ ఇదే వైఖరితో ముందుకెళ్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఎక్స్‌లో ఓ పోస్టు చేస్తూ శనివారం సాయంత్రం 7 గంటలకు ఇండియా కూటమి సమావేశమవుతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ మాట్లాడుతూ ఇండియా కూటమి ఐక్యంగా ఉందని, కూటమి నాయకులు శనివారం ఆన్‌లైన్‌లో చర్చల అనంతరం ఢిల్లీలో సమావేశమవుతారని పేర్కొన్నారు. బీహార్‌లో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), పహల్గామ్ దాడిపై చర్చకు డిమాండ్, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై నాయకులు చర్చించే అవకాశం ఉంది. నేటి సమావేశానికి అందరూ హాజరవుతారని జైరాం రమేశ్ తెలిపారు. వేర్వేరు కార్యక్రమాల కారణంగా నాయకులు ఢిల్లీకి రాలేరని, పార్లమెంటు సమావేశాలకు ముందు ఆన్‌లైన్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించామని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఢిల్లీలో సమావేశమవుతామని వివరించారు.

### మాతో ఆటలు వద్దు.. బ్రిక్స్ కూటమిని

# మరోసారి హెచ్చరించిన ట్రంప్

అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. బ్రిక్స్ కూటమిలోని దేశాలను మరోసారి హెచ్చరించారు. బ్రిక్స్ దేశాలు తమ దేశ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తామన్నారు. శుక్రవారం వైట్‌హౌస్‌లో క్రిప్టోకరెన్సీ చట్టాన్ని ఆమోదించిన సందర్భంగా ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బ్రిక్స్ కూటమిని లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు దిగారు. బ్రిక్స్ చిన్న సమూహమని, అది వేగంగా పతనమవుతోందని ట్రంప్ వ్యాఖ్యానించడం గమనార్హం. బ్రిక్స్ దేశాలు డాలర్‌ను, దాని ఆధిపత్యాన్ని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నాయని, అలాంటి చర్యలను సహించేదిలేదని ట్రంప్ స్పష్టం చేశారు. డాలర్‌కు ఉన్న ప్రపంచవ్యాప్త గుర్తింపును రక్షిస్తానన్నారు. అలాగే అమెరికాలో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీని సృష్టించడానికి అనుమతించమని ట్రంప్ వెల్లడించారు. అమెరికా కరెన్సీ పతనాన్ని తాను ఎట్టిపరిస్థితుల్లో అనుమతించేది లేదని స్పష్టం చేశారు. తన సుంకాల హెచ్చరిక తర్వాత జరిగిన బ్రిక్స్ సమావేశానికి హాజరు శాతం గణనీయంగా తగ్గిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వారు సుంకాలను చెల్లించదలుచుకోలేదని, అందుకే సమావేశానికి రావడానికి కూడా భయపడుతున్నారని ట్రంప్ ఎద్దేవా చేశారు.

బ్రిక్స్ కూటమిపై ట్రంప్ కోపానికి కారణం ఇదే!

అమెరికా డాలర్ ప్రపంచ ముడి చెల్లింపులు కరెన్సీగా ప్రాముఖ్యం కలిగి ఉంది. ఆయిల్ కొనుగోలు నుంచి అంతర్జాతీయ రుణాల వరకు డాలర్ రూపంలోనే జరుగుతున్నాయి. ఈ క్రమంలో బ్రిక్స్ దేశాలు 'డీ-డాలరైజేషన్' పేరుతో స్థానిక కరెన్సీలు వాడటంపై చర్చలు జరుపుతున్నాయి. ఇది అమెరికాకు ఆర్థికంగా, వ్యూహాత్మకంగా హాని చేయవచ్చని ట్రంప్ భావిస్తున్నారు. ఈ కారణంగానే బ్రిక్స్ దేశాలను ఒత్తిడిలో నెట్టేందుకు సుంకాల పేరుతో హెచ్చరిస్తున్నారు.

### ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని

# పరిశీలించిన చంద్రబాబు

తిరుపతి: ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా.. రేణిగుంట మండలం తూకివాకం వద్ద ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను చంద్రబాబు పరిశీలించారు. ట్రీట్ చేసిన నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారని అధికారులను అడిగారు. రీసైకిలింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని సూచించారు. తిరుపతి సహా 40 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. విశాఖ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో వ్యర్థాలను సద్వినియోగం చేసేలా చూడాలని పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో దేశానికి రోల్ మోడల్‌గా ఏపీ నిలిచేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

# మున్ముందు ఏం జరగనుందో చూద్దాం...

### లోకేశ్ కు ధన్యవాదాలు తెలిపిన ఆనంద్ మహీంద్రా




అమరావతి: మహీంద్రా కంపెనీ నుంచి కొత్తగా ఫ్యూరియో-8 ట్రక్కులు మార్కెట్లోకి విడుదలైన సందర్భంగా తమ తెలుగు అడ్వర్టయిజ్ మెంట్ వీడియోను ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా నిన్న సోషల్ మీడియాలో పంచుకున్నారు. తెలుగులో చేసిన ఈ ట్వీట్ ను ఏపీ మంత్రి నారా లోకేశ్ రీట్వీట్ చేసి, ఆ యాడ్ బాగుందంటూ కితాబిచ్చారు. ఏపీలో పరిశ్రమ స్థాపనకు అన్ని అవకాశాలు ఉన్నాయని, మహీంద్రా సంస్థ దీనిపై ఆలోచించాలని కోరారు. దీనిపై నేడు ఆనంద్ మహీంద్రా స్పందించారు. మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలిపారు. "ఏపీలో అనేక అవకాశాలు ఉన్నాయి. ఏపీ అభివృద్ధి ప్రస్థానంలో మేం కూడా భాగస్వామ్యం అయితే ఎంతో గర్విస్తాం. సోలార్ ఎనర్జీ, సూక్ష్మ నీటిపారుదలతో పాటు టూరిజం వంటి వివిధ రంగాలకు సంబంధించి మా బృందాలు ఇప్పటికే చర్చలు జరుపుతున్నాయి. మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది... మున్ముందు ఏం జరగనుందో చూద్దాం" అని ఆనంద్ మహీంద్రా ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసీఏఐ




నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ గా సీఏ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధతతో కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో సీఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సీఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు.

చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు

భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ వైద్యులు, ఇంజనీర్ల కంటే ఎక్కువగా సీఏలను తయారు చేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సీఏ చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువ. 10 వేల మంది సీఏ చదువుతున్నారు. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుంచి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సీఏలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సీఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సీఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం.

ఆర్థికాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం

సీఏ వృత్తి పన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ). వికసిత్ భారత్ లో భాగంగా 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోదీ ఆకాంక్ష. కాగా, అందులో 2.4 ట్రిలియన్ డాలర్లు సాధించాలన్నది ఏపీ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థిక వృద్ధిలో భాగస్వామి కావడం ఏపీ బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ప్రస్తుత వాటా 4.85 శాతం కాగా, 2047 నాటికి 6.67 శాతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

క్వాంటమ్‌తో మారనున్న రూపురేఖలు

సౌత్ ఆసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పు కోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళుతున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో ఏఎన్ఎస్ఆర్, సత్వ జీసీసీతో పాటు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు రాబోతున్నాయి.

చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందా

నేను విజనరీ లీడర్ చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75 ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటీ, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి. టీడీపీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు ప్రారంభించిన హెరిటేజ్‌ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి సమర్థవంతంగా నడిపిస్తున్నారు.

సీఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్

నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టీక్యూ (టెక్ కోషెంట్) కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాం. సీఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సీఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. ఏపీ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సీఏలు భాగస్వాములు కావాలి... అంటూ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసీఏఐ వైస్ ప్రెసిడెంట్ డి. ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచీ ఛైర్మన్ ఎన్. రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచీ ఛైర్మన్ చింతా రఘునందన్, వైస్ ఛైర్మన్ బి. ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పై తీవ్ర విమర్శలు గుప్పించిన సోము వీర్రాజు

అమరావతి: వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడే విధానాన్ని జగన్ మార్చుకోవాలని అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని... అధికారుల అంతు చూస్తామని జగన్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైళ్లకు వెళుతున్నారని చెప్పారు. వైసీపీ హయాంలో రూ. 420కి నెయ్యి కొని తిరుమలలో లడ్డూలు తయారు చేశారని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రూ. 320కి కొంటారా? అని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు ఎందుకు జైళ్లకు వెళుతున్నారో జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. లోకేశ్ చేసిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేశారో రికార్డులను వెనక్కి తీయిస్తే వారి అరాచకాలు బయటపడతాయని చెప్పారు. ప్రభుత్వాన్ని బెదిరించినంత మాత్రాన ప్రజలు మిమ్మల్ని నమ్మరని... మీరు మళ్లీ అధికారంలోకి రావడం కలేనని వీర్రాజు అన్నారు. 2029లో కూడా కూటమే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గొయ్యి కూడా పూడ్చలేదని విమర్శించారు. గతంలో తనను గుడివాడకు వెళ్లకుండా అడ్డుకున్నారని చెప్పారు. తాను రామతీర్థం నుంచి కపిలతీర్థం వెళ్లడానికి కూడా జగన్ ప్రభుత్వం అనుమతించలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్నంత గౌరవం తెలంగాణపై కూడా ఉందని చెప్పారు. ఏపీలోని అన్ని పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని కోరారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు మళ్లీ పెరిగిన వరద

శ్రీశైలం: ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణానది నిండుగా ప్రవహిస్తోంది. జూరాల ప్రాజెక్టు 15 గేట్లను ఎత్తివేశారు. దీంతో, శ్రీశైలం డ్యామ్ కు భారీగా వరద నీరు చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 881.60 అడుగులుగా ఉంది. డ్యామ్ నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా... ప్రస్తుత నీటిమట్టం 196.561గా ఉంది. వరద ప్రవాహం పెరిగితే ప్రాజెక్టు గేట్లను మళ్లీ ఎత్తే అవకాశం ఉంది. ప్రాజెక్టు కుడి, ఎడమ వైపు విద్యుత్ కేంద్రాల ద్వారా నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

### దౌత్య విభేదాల తర్వాత.. తొలిసారి మాల్దీవులకు

# ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారంలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జులై 23 నుంచి 26 వరకు యూకే , మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులతో బలమైన దౌత్య సంబంధాలు, పరస్పర ప్రయోజనాలు పునరుద్ధరించడానికి ఈ పర్యటన సహకరిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తంచేశారు. జులై 23-24 తేదీలలో మొదట యూకేలో జరగనున్న భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై జరిగే చర్చల్లో మోదీ పాల్గొని..ఒప్పందంపై సంతకం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. యూకే ప్రభుత్వంతో దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. అనంతరం జులై 25-26 తేదీలలో ప్రధాని మాల్దీవులకు వెళ్లనున్నారు. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు.

**మోదీ లేకపోతే.. 150 సీట్లు కూడా**

**గెలిచేవాళ్లం కాదు: భాజపా ఎంపీ**

గతేడాది జనవరిలో లక్షద్వీప్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఇది ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీసే స్థాయికి చేరింది. అనేకమంది భారతీయులు.. ఆ దేశ టూర్ ప్లాన్‌ను విరమించుకున్నారు. సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిన మాల్దీవులు.. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. అనంతరం ఆ మంత్రులపైనా వేటు వేసింది. ఆ తర్వాత నుంచి అధ్యక్షుడు ముయిజ్జు తీసుకున్న భారత వ్యతిరేక నిర్ణయాలు కూడా ఇరుదేశాల మధ్య దూరాన్ని పెంచాయి.

### అప్పుడే పాక్‌తో మ్యాచులా?..

# బీసీసీఐపై ప్రియాంక చతుర్వేది ఫైర్

ఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌తో పలు ద్వైపాక్షిక, ఇతర సంబంధాలను భారత్ తెంచుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీకి బీసీసీఐ అనుమతించడాన్ని శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది తప్పుబట్టారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో ఎలాంటి సంబంధాలు ఉండవని కేంద్ర ప్రభుత్వం చెప్పిన విషయాన్ని ఆమె భారత క్రికెట్ బోర్డుకు గుర్తు చేశారు. పహల్గాంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకోక ముందే పాక్‌తో మ్యాచ్‌లు ఆడటం సరికాదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌తో ఎలాంటి సంబంధాలు లేవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, బీసీసీఐ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుంటే మోదీ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రియాంక చతుర్వేది ప్రశ్నించారు. తమ వారిని కోల్పోయిన కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయి ఉంటే బీసీసీఐ, ఐసీసీలు తమ డబ్బు గురించి ఆలోచించడం వారి నైతికతను ప్రశ్నిస్తోందన్నారు. మ్యాచ్‌లో పాల్గొనే ఆటగాళ్లకు సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దేశమంతా ఆందోళన వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఉగ్రవాదులను పోషిస్తున్న పాక్‌తో సంబంధాలను తెంచుకోవడానికి సిద్ధమైన భారత్.. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. పహల్గాం ఎఫెక్ట్ ఇరుదేశాల క్రీడా సంబంధాలపైనా పడే అవకాశం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆసియా కప్ లోనూ భారత్ పాల్గొనడంపై క్రికెట్ వర్గాలు అనుమానం వ్యక్తం చేశాయి. మరోవైపు క్రికెట్ సహా ఇతర క్రీడల్లో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడకూడదని ఇప్పటికే భారత్ నిర్ణయం తీసుకుంది. క్రికెట్‌లోనూ ఇరు జట్ల మధ్య సిరీస్‌లు జరగడం లేదు. ఇరు దేశాల జట్లు ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. కాగా.. వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భాగంగా ఆదివారం భారత్ ఛాంపియన్స్- పాకిస్థాన్ ఛాంపియన్స్ మధ్య బర్మింగ్‌హామ్ వేదికగా మ్యాచ్ జరగనుంది. యువరాజ్ సింగ్ నాయకత్వంలో భారత్ తలపడనుంది. శిఖర్ ధావన్, సురేశ్ రైనా, అంబటి రాయుడు, గుర్కీరత్ సింగ్, యూసఫ్ పఠాన్, స్టువర్ట్ బిన్నీ, ఇర్ఫాన్ పఠాన్, రాబిన్ ఉతప్ప, హర్భజన్ సింగ్, పీయూశ్ చావ్లా, వినయ్ కుమార్, వరుణ్ ఆరోన్, అభిమన్యు మిథున్, సిద్ధార్థ్ కౌల్ భారత స్క్వాడ్‌లో ఉన్నారు.

### 300కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై

# విరుచుకుపడిన రష్యా..!

కీవ్: కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు కొనసాగుతున్నప్పటికీ.. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో.. కీవ్‌పై 300కి పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. దాడిలో అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారని..



వారిని బయటకు తీసుకొచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లోని ఒడెసా నగరంపై 20కి పైగా డ్రోన్లు, పదుల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్ర గాయాలపాలైనట్లు ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. భారీ ఆస్తి నష్టం సంభవించిందని.. ఈశాన్య సుమీ ప్రాంతంలో కీలకమైన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని తెలిపారు. యుద్ధం సమయంలో తమకు అండగా ఉంటూ.. ఆయుధాలను సరఫరా చేస్తున్న మిత్ర దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు.

కీవ్‌కు ఆయుధాలను పంపిన ఆస్ట్రేలియా

రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ఎదుర్కోవడానికి ఉక్రెయిన్‌కు..ఆస్ట్రేలియా ఆయుధ సహాయం చేస్తోంది. ఇందులో భాగంగా శనివారం కీవ్‌కు %వీ1ూ%1 అబ్రమ్స్ ట్యాంకులను అందజేసింది. ఇతర సామగ్రిని రాబోయే నెలల్లో పంపనున్నట్లు ఆస్ట్రేలియా రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్ పేర్కొన్నారు. మాస్కో కీవ్‌పై చేస్తున్న చట్టవిరుద్ధమైన, అనైతిక దండయాత్రకు వ్యతిరేకంగా తాము ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

# నాడు జన్మభూమి...నేడు పీ4...




అంబేద్కర్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎంతోమందిని ఉన్నత స్థానానికి ఎదిగేలా చేసేందుకు వారి జీవితంలో ఎవరో ఒకరు సాయం చేశారు. సమాజంలో విజయం సాధించిన అందరూ సామాజిక బాధ్యతగా సమాజం కోసం తిరిగి ఖర్చు పెట్టాలి. గేట్స్ ఫౌండేషన్ ఈ విషయంలో స్ఫూర్తిగా నిలుస్తుంది. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నాను. రాష్ట్రంలో ఇప్పటివరకు 5 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాం. వీరికి సాయం చేసేందుకు 47 వేల మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారు" అని ముఖ్యమంత్రి చెప్పారు.

నాడు జన్మభూమి... నేడు పీ4

"47 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండో విడత సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఐటీకి పెద్దపీట వేశాను. విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాను. ఇవన్నీ మంచి ఫలితాలను ఇచ్చాయి. తెలుగు ప్రజలు అన్నింటా అభివృద్ధి చెందారు. సంపద సృష్టించగలిగాం. దీంతో సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేయగలిగాం. అలాగే, జన్మభూమి వంటి కార్యక్రమం ద్వారా అందరినీ అభివృద్ధిలో భాగస్వామ్ముల్ని చేశాం. రాష్ట్రంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేదలను ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురావాలన్నదే నా సంకల్పం. పేదల భవిష్యత్ బంగారుమయం చేసేందుకు పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం" అని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పలువురు మార్గదర్శులు ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు.. ఆశయాలకు తాము అండగా ఉంటామని చెప్పారు. పేదల కోసం ఇంతగా ఆలోచన చేసిన నాయకుడ్ని గతంలో తామెప్పుడూ చూడలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీని రాజు, రవి సన్నారెడ్డి-శ్రీ సిటి, అనిల్ చలమలశెట్టి-గ్రీన్కో, డాంగ్ లీ-కియా మోటార్స్, పీవీ కృష్ణారెడ్డి-మెగా ఇంజనీరింగ్, ఏవీవీ రంగరాజు-ఎన్ సి సి, వీవీఎన్ రావు-జీఎమ్మార్, సజ్జన్ కుమార్ గోయెంకా-జయరాజ్ ఇస్పాత్ లిమిటెడ్, దొరైస్వామి-బ్రాండిక్స్, సతీష్ రెడ్డి-రెడ్డి ల్యాబ్స్, సుచిత్రా ఎల్లా-భారత్ బయోటెక్, జయకృష్ణ-అమర్ రాజా, శ్రీనివాసరావు-బీఎస్సార్, పూజా యాదవ్-హీరో మోటార్స్ కార్పోరేషన్, విక్రమ్ నారాయణరావు- లాయడ్ హెల్త్ కేర్, ఇంద్రకుమార్-అవంతి ఫీడ్స్, శివప్రసాద్-హెచ్సీఎల్, గురు-సెల్ కాన్ మొబైల్స్, మాధవ్-రిలయన్స్, పీవీ వెంకటరమణ రాజు-రామ్ కో, ఎం. శ్రీనివాసరావు-జెమిని ఎడిబుల్స్ సంస్థల నుంచి విందు సమావేశానికి హాజరయ్యారు.

## తెలంగాణ తిరుమల ను దర్శించుకున్న పోచారం భాస్కర్ రెడ్డి



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు శివారులో కొలువైన కలియుగ దైవం స్వామివారిని దర్శించుకున్న మాజీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి ఛైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు అప్పారావ్,నరసరాజు, సాయిబాబా,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి



మంచిర్యాల జిల్లా,(శుభోదయం న్యూస్): టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.చక్రపాణి, జి.రాజవేను మాట్లాడుతూ గురుకుల పాఠశాలలలో పనిచేసే రెగ్యులర్ ఉపాధ్యాయులకు పారిటి స్కేల్స్ వర్తింప చేయాలని, గురుకుల ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,గురుకులాల్లో ప్రత్యేక వార్డెన్ నియమించాలని, గురుకులాల్లో పనిచేసే గెస్ట్, పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు 12 నెలల కనీస వేతనం ఇవ్వాలని, నైట్ స్టడీ అవర్సు నుండి మహిళలకు మినహాయింపు ఇవ్వాలని, ప్రభుత్వ సెలవు దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు మరుసటి రోజు వీక్లీ ఆఫ్ మంజూరు చేయాలని, నైట్ స్టే చేసిన ఉపాధ్యాయులకు మరుసటి రోజు ఉదయాన్నే రిలీవ్ చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని, హెల్త్ సూపర్ వైజర్ గా ఇంకొకరిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏలను మంజూరు చేయాలని, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, పెండింగ్లో ఉన్న బిల్లుల అన్నింటిని వెంటనే రిలీజ్ చేయాలని,317 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు మెరుగైన హెల్త్ స్కీమ్ తీసుకురావాలని, కేజిబివి సిబ్బంది మరియు ఆశ్రమ పాఠశాలల సిఆర్టి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, ప్రత్యేక వార్డెన్లను, కేర్ టేకెర్లను నియమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్ట్ లను భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటును నిబంధనల ప్రకారం చేపట్టాలని నిర్వహించాలని, కేజిబివి సిబ్బంది మరియు ఆశ్రమ పాఠశాలల విషయంలో సిఆర్టి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, ప్రత్యేక వార్డెన్లను, కేర్ టేకెర్లను నియమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బబిత మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధం : రామడుగు లక్ష్మణ్



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్): సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై మొదటిసారి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించిన సిపిఐ మండల నాయకులుఈరోజు బెల్లంపల్లి పట్టణ పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం అధ్యక్షతన జరిగినదిఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ రాబోయే అటువంటి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అదేవిధంగా గత నెల జూన్ 21, 22 వ తేదీన జరిగిన జిల్లా మహాసభలలో చేసిన తీర్మానాలను జిల్లా కార్యదర్శి వివరించారు బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి పాలిటెక్నిక్ కాలేజీని అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు అన్ని కోర్సులను అందుబాటులోకి తేవాలని నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని బస్ డిపో ఏర్పాటు చేయాలని పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని నూతన బొగ్గు బావలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును వద్ద నిర్మించి జిల్లాకు తాగునీరు సాగునీరు అందించాలని కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బెల్లంపల్లి నియోజకవర్గానికి గోదావరి నీరు సరఫరా చేసి ఇంటింటికి మంచినీరు ఇవ్వాలి అసెంబ్లీ తీర్మానం ప్రకారం స్థానిక సంస్థలలో బిసి సమాజానికి 42% సీట్లు విధిగా అన్ని పార్టీలు కేటాయిస్తూ సంబంధిత జీవోను తీసుకురావాలిబెల్లంపల్లి మండలం (అర్బన్) లో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీరును ప్రతిరోజు ఇంటింటికి అందించాలి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచుతూ అందరికీ పని కల్పించాలి ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి.ఈ కార్యక్రమంలోసిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, మండల కార్యవర్గ సభ్యులు, గోమాస గంగారాం, సహదేవ్ రావు, బుడిమే వెంకటేష్, కందుల సుదర్శన్, మేకల తిరుపతి, కళాని భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయబద్ధంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలి

### భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్) : చెన్నూరు నియోజకవర్గంకోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామ రైతులు 72 సంవత్సరాలుగా అనుభవిస్తున్న భూమికి బె శరతు గా పట్టాలు ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు ఈరోజు ఉదయం బిజెపి జిల్లా ప్రతినిధి బృందం దుర్గంఅశోక్ నేతృత్వంలో బిజెపి ప్రతినిధి బృందం సర్వాయిపేట గ్రామ రైతులతో మాట్లాడిన అనంతరం చెన్నూరు పట్టణ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలియజేశారు.1952 నుండి 1974 వరకు పట్టా లోపల ఉన్న సుమారు 15 మంది పట్టాదారుల వారసులు 240 ఎకరాల భూమిని 72 సంవత్సరాలుగా అనుభవిస్తున్నారని వ కానీ అప్పటి మక్తదారులు కొందరు రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని 1972లో ఖలీల్ అహ్మద్ జలీల్ అహ్మద హైదర్ బి ఇతర 10 మందిపై స్పెషల్ సప్లమెంటరీ సేత్వార్ ద్వారా పట్టా భూమిని ప్రభుత్వ భూమిగా చూపిస్తూ పట్టాలు మార్పిడి చేయించుకున్నారు.కానీ ఆ పట్టాదారులు ఏనాడు కూడా ఆ భూమి అనుభవించడం, దున్నడం,పంటలు పండించడం చేయలేదని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తర్వాత అనుభవదారు కాలం తీసివేయడంతో పట్టాదారులు కొంతమంది అధికారులను ప్రలోభాలకు గురిచేసి పట్టా పాస్ బుక్కులు తీసుకొని న్యాయబద్ధమైన రైతులను వేధిస్తున్నారని దయచేసి రాష్ట్ర ప్రభుత్వం మోకా సర్వే చేయించి 1952 నాటి పట్టాదారుల వారసులకు పట్టాలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయమై ఇప్పటికే ఏం రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామికి బహిరంగ ఉత్తరం రాయడం జరిగిందని మరోసారి ప్రెస్ మీట్ ద్వారా పేద ఎస్సీ ఎస్టీ బీసీ రైతులకు న్యాయం చేయాలని ఆయనను కోరుతున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరు వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ కోటపల్లి మండల నాయకులు పెద్దింటి పున్నం చంద్, మంత్రి రామయ్య కాసెట్టి నాగేశ్వరరావు, దుర్గం నరసింహులు, కందుల వెంకటేష్, చెన్నూరు పట్టణ నాయకులు తుమ్మ శ్రీపాల్, జాడి తిరుపతి, కమ్మల శ్రీనివాస్, గర్రెపల్లి వెంకట నరసయ్య బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండారు శ్రీకాంత్ రావు ని కలిసిన గజ్వేల్ నూతన సీఐ



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జులై 19: గజ్వేల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రవికుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావునీహైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.సందర్భంగా బండా శ్రీకాంత్ రావు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు ఆయన మాట్లాడుతూ గజ్వేల్ సర్కిల్ లో శాంతి భద్రతలను కాపాడాలని చట్టాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ సహకారం ఎల్లవేళలా ఉంటుందని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు

## చింతల మానేపల్లి మండలంలో యూరియా కొరత



కొమురం భీం ఆసిఫాబాద్, జిల్లా (శుభోదయం న్యూస్) : కాగజ్ నగర్ నియోజకవర్గంచింతల మానేపల్లి మండలం నోటిఫైడ్ గ్రామాల గిరిజనేతర రైతులకు పట్టాలు లేవని, అందరికీ యూరియా అందించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. వర్షాకాలం నెల గడిచినా గిరిజన, ఇతర రైతులకు యూరియా బస్తాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.యూరియా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, బీజేపీ ఎమ్మెల్యే కేంద్రం నుంచి సరఫరా సాధించలేకపోయారని విమర్శించారు. కొరత వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు, పంట నష్టం ఎదుర్కొంటున్నారని, తక్షణం యూరియా సరఫరా చేయాలని కోరారు.సమస్య కొనసాగితే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావ్, మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, నాయకులు, మున్నా ఖాన్, షాకీర్, ఆదే శ్రీను, రామటేంకి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముత్యాల పోచమ్మకు బోనాల ఊరేగింపు

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాల సమర్పణ



పాపన్నపేట, జూలై 19 (శుభోదయం న్యూస్): మండల కేంద్రం పాపన్నపేట లో ఉన్న ముత్యాల పోచమ్మకు ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం మున్నూరు కాపు సంఘం సభ్యులు బోనాల ఊరేగింపు నిర్వహించనున్నారు. ఉదయం నుంచి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. మున్నూరు కాపు సంఘం పెద్దలు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కోరారు.



## శంకర్‌పల్లిలో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని, ఎంఎంటీఎస్ రైలును పొడిగించాలని...

### రైల్వే మంత్రికి స్థానిక బిజెపి నాయకుల వినతి



శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి : శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కు శనివారం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విచ్చేశారు. ఈ సందర్భంగాశంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను ఆపాలని కేంద్ర మంత్రులు వారు కోరారు.1) ట్రైన్ నెంబర్ 17319 హుబ్లీ జంక్షన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు2) ట్రైన్ నెంబర్ 18520



ముంబై ఎల్.టి.టి నుండి విశాఖపట్నం జంక్షన్ రైలు3) ట్రైన్ నెంబర్ 12750 బీదర్ నుండి మచిలీపట్నం4) ట్రైన్ నెంబర్ 17320 హైదరాబాద్ నుండి హుబ్లీ జంక్షన్ రైలు5) ట్రైన్ నెంబర్ 18519 విశాఖపట్నం జంక్షన్ నుండి ముంబై రైలు6) ట్రైన్ నెంబర్ 12749 మచిలీపట్నం నుండి బీదర్ రైళ్లను ఆపాలని, ఎంఎంటీఎస్ రైలు లింగంపల్లి నుండి శంకర్‌పల్లి వరకు పొడిగించాలని వారు కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవతి హైస్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు



శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి : రేవతి హైస్కూల్లో శనివారం ఆషాడ మాస బోనాలు కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకొని అమ్మవార్లకు బోనం సమర్పించారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, జ్యోత్స్నశ్రీ, ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, కాశిరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో గ్రీన్ కలర్ డే వేడుకలు



శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మునిసిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో గ్రీన్ కలర్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ విద్యార్థిని, విద్యార్థులకు 1000 మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి నీరు పోయాలని సూచించారు. మొక్కలను నాటడమే కాదు వాటి ఎదుగుదలకు కూడా పాటుపడాలని పేర్కొన్నారు. పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలను పెంచడం ద్వారా ప్రకృతి ఆహ్లాదకరంగా, రమణీయంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, జోష్ణశ్రీ, ఇన్చార్జ్ అర్చన, సాంబశివరావు, కాశి రావు ఉన్నారు.

## కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

### పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



రేగొండ మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు గోరి కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం సంవత్సరం కాలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, కార్డుల్లో నూతన పేర్లు జత చేయడం చేపట్టినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 5967 నూతన రేషన్ కార్డులు, 10349 అదనపు కుటుంబ సభ్యులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్డులు మంజూరుతో 33,017 మంది సభ్యులు లబ్ది పొందుతున్నారని, అదనంగా 200 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ, కుటుంబ సభ్యులు నమోదు చేయు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇంకనూ అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీ చేయడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో అవసరమని వీటి ద్వారా వివిధ రకాలైన ధ్రువీకరణ పత్రాలు జారీ, ఉచిత వైద్య సేవలకు ఉపయోగ పడుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... జిల్లాలో 8993 నూతన రేషన్ కార్డులు, 14949 మంది అదనపు కుటుంబ సభ్యులు నమోదు జరిగిందని తెలిపారు. ఇట్టి మంజూరు ద్వారా 48,524 మంది సభ్యులకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ఇందుకు గాను మొత్తం 300 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి 6 కిలోలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హత మేరకు కార్డులు మంజూరు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసిన వారందరికీ సమగ్ర విచారణ అనంతరం రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ప్రజలకు చాలా ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల అకాడమీ పాఠశాల నందు ఆసక్తికరంగా సాగిన ఊదారంగు ఆక్టివిటీ.





నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): బాల అకాడమీ పాఠశాలలో జులై 19వతేది శనివారం రంగులు - ప్రత్యేకతలు కార్యక్రమంలో భాగంగా వంగపండు రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వంగపండు దుస్తులు ధరించి, వంగపండు రంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల కరెస్పా%శీ%డెంట్ శ్రీ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత మాట్లాడుతూ ఇంద్రధనస్సు లోపలి అంచున ఉన్న ఏడవ రంగు వైలెట్ అనగా వంగపండు రంగు. ఈ రంగు ని ఊదారంగు అనికూడా పిలుస్తారు. వైలెట్ అనే మొక్క యొక్క పుష్పం నుండి ఈ పేరు వచ్చింది. ఈ వంగపండు రంగు మాయాజాలన్ని, సమృద్ధి మరియు సంపదను సూచిస్తుంది తెలివిని మరియు నియంత్రణ శక్తిని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేసే శక్తి గలది అని వంగపండు రంగు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రీ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత చిన్నారులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## రామగుండం తహసీల్దార్ కలిసి అర్హులైన వారికి రేషన్ కార్డులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరిన మద్దెల దినేష్



రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అర్హులైన ప్రజలు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరిలో నిర్వహించిన ప్రజాపాలన మరియు మీ సేవ కేంద్రాల ద్వారా పది వేల మందికి పైగా దరఖాస్తు చేసుకుంటే అధికారులు కేవలం వేయి మందికి పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ప్రకటించారని, అర్హులైన వారికి ఇంకేప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.శనివారం రోజున రామగుండ తహసీల్దార్ ఈశ్వర్ ప్రసాద్ ని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా మద్దెల దినేష్, గడప శ్రీకాంత్ కలిసి అర్హులైన వారికి విచారని చేసి రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ మొత్తం మీ సేవ ద్వారా రామగుండం తహసీల్దార్ కార్యాలయానికి చేరిన 5,556 దరఖాస్తులు రాగ 3,197 అప్రూవల్ చేసామని మరియు 888 జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో పెండింగ్లో ఉన్నాయని ముగిత 1470 వరకు స్థానిక తాహసిల్దార్ కార్యాలయం లో ఉన్నాయని వాటి పై విచారణ కొనసాగుతున్నాయని అనంతరం అట్టి రేషన్ కార్డు లు మంజూరు చేస్తామని తహసీల్దార్ ఈశ్వర్ ప్రసాద్ స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు.ఇక పోతే రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గతంలో కూడ ప్రజాపాలన పేరుతో హడావిడి చేస్తూ నానా హంగామా సృష్టిస్తూ రేషన్ కార్డులు ఒకటే రోజులో మంజూరు చెస్తామన్నట్లే ప్రచారం చేసారని ధరఖాస్తులు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్వీకరించరని ఇప్పటి వరకు ఒక్కటీ అంటే ఒక్కటీ కూడ మంజూరు చేయాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. అర్హులైన పేద ప్రజలు రేషన్ కార్డులు లేక అనేక అవస్థలు పడుతున్నారని, ప్రజాపాలన లో సుమారు 7749 దరఖాస్తు ల డాటా ఎంట్రీ ప్రభుత్వ ప్రత్యేక యాప్ లో అప్ లోడ్ చేసి సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు ఎందుకు రేషన్ కార్డులు మంజూరు చేయలేదని అధికారులను ప్రశ్నించారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మరియు పౌరసరఫరాల శాఖ అధికారుల జాప్యం వల్ల అర్హులైన వారికి రేషన్ కార్డ్ అందలేక వివిధ రకాలుగా నష్టపోతున్నారన్నారు.కనీసం ఎప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ కలెక్టర్, లోకల్ అదనపు కలెక్టర్ స్పందించి రామగుండం పారిశ్రామిక ప్రాంత పరిధిలోని అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని దినేష్ డిమాండ్ చేసారు. లేని యెడల ధరఖాస్తూ దారులతో కార్యాలయాల ముందు ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

## బడిలోనే బ్యాంకు

## స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లిని ప్రారంభించిన డీఈవో



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూలై -19: నిజమే! పాఠశాలలో ఏకంగా ఒక బ్యాంకును ప్రారంభించుకున్నారు. విద్యార్థులు విచ్చలవిడిగా ఖర్చు చేసి చివరికి అప్పలపాలయ్యే మనుషులను ఈ రోజుల్లో ఎంతోమందిని చూస్తున్నాం. ఆర్థిక క్రమశిక్షణ అదుపుతప్పి ఊబిలో ఇరుకుంటున్న వారు ఎందరో. ఇలాంటి పరిస్థితుల్లో ఓ చక్కని ఆలోచన చేశారు ఆ పాఠశాల ఉపాధ్యాయులు. తమ విద్యార్థుల జీవితంలో ఆర్థిక క్రమశిక్షణ అదుపు తప్పకుండా ఉండేందుకు విద్యార్థుల కు పాఠశాల దశ లోనే పొదుపు సూత్రాలు బోధిస్తున్నారు. అందుకోసం విద్యార్థులను సిద్ధం చేశారు ఏకంగా బ్యాంకు ని బడిలో ఏర్పాటు చేశారు. అందులో క్రెడిట్ ఓచర్ , డెబిట్ ఓచర్ నింపడం. లెడ్జర్ నిర్వహించడం లాంటి బ్యాంకింగ్ సేవలకోరకు ఒకరు మేనేజర్ గా. మరొకరు అసిస్టెంట్ మేనేజర్ గా ముగ్గురు క్యాషియర్లుగా. మరో ముగ్గురు అకౌంటెంట్గా. ఓ ఇద్దరు క్లార్కులుగా నలుగురు హెల్ప్ డెస్క్ సిబ్బంది గా. వ్యవహరించనున్నారు. ఖాతాదారులు అయిన విద్యార్థులకు ప్రత్యేకంగా పాస్ బుక్, ఖాతా నంబర్ ఇస్తారు. విద్యార్థులు తాము ఇంటివద్ద నుండి తెచ్చుకున్న డబ్బులను అప్పటికప్పుడు ఖర్చు చేయకుండా వాటిని బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. అవసరం అయినప్పుడు పాస్ బుక్కు తెచ్చుకొని, డెబిట్ ఓచర్ నింపి అవసరం ఉన్న మేరకు డబ్బులు తీసుకుంటారు. ఈ బ్యాంకింగ్ వ్యవహార మొత్తం కూడా బోధనకు ఎలాంటి ఇబ్బంది కలిగించదు. బ్యాంకు పాఠశాల ప్రారంభం కంటే ముందు ఉదయం 8:30కు తెరిచి 9 గంటలకు క్లోజ్ చేస్తారు. ఆ తదుపరి మధ్యాహ్నం లంచ్ టైం లో 12 గంటల 30 నిమిషాల నుండి ఒంటిగంట 15 నిమిషాల వరకు తెరుస్తారు. మరో దఫా పాఠశాల ముగిసిన పిదప అంటే సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల తర్వాత తెరుస్తారు.ఈ సమయాల్లో మాత్రమే విద్యార్థులు బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవచ్చు. ఈ రకంగా రూపుదిద్దుకున్న స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి పేరుతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్రెపల్లి లో ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులకు పొదుపు సూత్రాలను బోధిస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని, ఇలాంటి బ్యాంకు రాష్ట్రంలో చాలా అరుదుగా ఉంటుందని , పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా చిన్నతనం నుండి ఆర్థిక క్రమశిక్షణ వైపుగా విద్యార్థులను తీర్చిదిద్దడం గొప్ప విషయమని, అలా అలవర్చుకున్న క్రమశిక్షణను విద్యార్థులు తమ జీవితంలో పాటించినట్లయితే సమాజంలో ఆర్థిక నేరాలు కానీ ఇతరత్రా అవకతవకలు కానీ జరిగే అవకాశం ఉండదని , మనిషి ఉన్నంతలో బ్రతకడం ఎలాగో నేర్చుకుంటాడని తద్వారా తన కుటుంబం , పిల్లల ఎదుగుదల సమాజాభివృద్ధి అనే అంశాలపై తగు జాగ్రత్త వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి కవిత ని, బ్యాంక్ ఆలోచన చేసి అందుకు విద్యార్థులను సన్నద్ధం చేసిన పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి వెంకటేష్ ని , సహకరించిన ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు. అంతకు ముందు ఎ ఎమ్ ఓ , హెచ్ ఎం , గైడ్ టీచర్లు మాట్లాడుతూ ఇలాంటి బ్యాంక్ లు ఇప్పటి వరకు రెండే ఉన్నాయని , ఒకటి జనగామ జిల్లాలో మరోటి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నాయని , కానీ అవి 100 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలు అని , అదే ఎస్ బి జి బ్యాంక్ 207 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల అని , దాంతో రాష్ట్రం లో ఉన్న మూడు బ్యాంక్ లలో ఎస్ బి జి పెద్ద బ్యాంక్ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్ గారు , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు!

## వివేకానంద హైస్కూల్లో కరస్పాండెంట్ కరుణసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సంబరాలు



జిన్నారం, (శుభోదయం న్యూస్): వివేకానంద హై స్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించారు. కరస్పాండెంట్ ఆధ్వర్యంలో రానున్న ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని శనివారం వివేకానంద హై స్కూల్ లో పిల్లలు బోనాలు ఎత్తుకొని నృత్యాలు ఆట పాటలతో ఆడుతూ ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులతో ఎంతో సంబురంగా బోనాల సంబరాలను జరిపామని చెప్పారు. ఈ బోనాల సంబరాలలో విద్యార్థిని, విద్యార్థులు పోతురాజు వేషాలతో, అమ్మవారి వేషధారణతో ఎంతగానో అలరించారు. పాఠశాల ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా ఈ సంవత్సరం అమ్మవారి దీవెనలు విద్యార్థులు, ఉపాధ్యాయులపై మెండుగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ కరస్పాండెంట్ కర్ణసాగర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాయన్న, ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు

మీ విజ్ఞన్న ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం వడ్ల కటింగ్ ఉండదు

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -19: పెద్దపల్లి మండలం పాలితం, కాసులపల్లి, గోపయ్యపల్లి గ్రామాల్లో శనివారం రోజున సీసీ రోడ్లు, డ్రైనేజీలు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సర కాలంలోపే 10 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద తరుగు పేరిట దోపిడి చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేశారని అన్నారు.. అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే 29 రాష్ట్రలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిరుపేదలందరికి సన్నబియ్యం అందించి మూడుపూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని అన్నారు అలాగే బి. ఆర్. ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు రైతులు పండించిన పంటలకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని అలాగే గతంలో ఇసుక, మట్టి అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు అలాగే దశలవారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు.. సంవత్సర కాలంలోనే ఎన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, డైరక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రియాజ్ అహ్మద్ జనరల్ సెక్రెటరీ హెచ్ ఎం ఎస్ (జె బి సి సి ఐ) మెంబర్ ఏ ఎల్ పి లో ఘనంగా జన్మదిన వేడుకలు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): కామ్రేడ్ రియాజ్ అహ్మద్ జనరల్ సెక్రెటరీ హెచ్ ఎం ఎస్ (జెబీసీసీఐ) మెంబర్ జన్మదిన సందర్భంగా ఏ ఎల్ పి లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ గోశిక అశోక్, బ్రాంచ్ సెక్రెటరీ మహేష్, ఫిట్ సెక్రటరీ రేవెల్లి రాజశేఖర్, మరియు ఆర్గనైజేషన్ సెక్రటరీ రంగు అంజి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు నవీన్ హుస్సేన్ శ్రీకాంత్ మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగ బోయిన రవికుమార్ మరియు షిఫ్ట్ ఇంచార్జ్ రానా చరణ్, బ్రాంచ్ కమిటీ సభ్యులు ట్రెజరర్ దస్తగిరి మరియు కిరణ్, ఉప్పు రమేష్, బీరయ్య మరియు హెచ్ఎంఎస్ కార్యకర్తలు శంకర్, రవి, సాయి దీపక్ శీను,సురేష్, రమేష్, తదితరులు మరియు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నేడు ముత్యాల పోచమ్మకు బోనాల ఊరేగింపు

### మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాల సమర్పణ



పాపన్నపేట జూలై 19 (శుభోదయం న్యూస్): మండల కేంద్రం పాపన్నపేట లో ఉన్న ముత్యాల పోచమ్మకు ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం మున్నూరు కాపు సంఘం సభ్యులు బోనాల ఊరేగింపు నిర్వహించనున్నారు. ఉదయం నుంచి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. మున్నూరు కాపు సంఘం పెద్దలు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కోరారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం....




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): నేడు బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల సర్కిల్ నందు "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర " కార్యక్రమం నిర్వహించిన పంచాయితీ సెక్రటరీ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి మండల ఉపాధ్యక్షుడు మరియు మార్కెట్ యార్డు డైరెక్టర్ శీలం నరసింహా గౌడ్ ప్లాస్టిక్ వాడకం వలన జరుగు ప్రమాదాల పై తగు సూచనలు ఇస్తూ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని ప్రతిజ్ఞ చేశారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## II, IV & VI సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -19: శనివారం రోజున శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్ ఫలితాలలో బీకాం,బీఎస్సీ మరియు బీబీఏ విభాగం నుండి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడం జరిగింది. ఆకుల శ్రీలేఖ 9.28, వాసాల సింధుజ 9.18, భూతగడ్డ మహేశ్వరి 9.13, భీముని కీర్తన 9.02, బాతుల స్వప్న 9.01, గోనె మధుమిత 9, బొడ్డుపల్లి శాలిని 9, సాత్విక వేమూసాని 9, జమ్మికుంట సాయి మేఘన 9,కల్లేపల్లి అక్షిత 8.85, సనా 8.85, మెండే వందన 8.82, ఎస్జిపిఏ సాధించడం జరిగింది.8.0 పైగా ఎస్జీపిఏ 86 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్. అభినందిస్తూ ప్రతి సెమిస్టర్ లాగానే ఈ సెమిస్టర్ లో కూడా చక్కటి ఫలితాలు సాధించాలని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## వర్షం వచ్చిందా తస్మాత్ జాగ్రత్త



జంగారెడ్డిగూడెం– డివిజన్ ఇంచార్జ్– జూలై 19 (శుభోదయం న్యూస్): చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామం ముక్కంపాడు గ్రామనికి వెళ్లే రహదారి పరిస్థితి అధ్వానం, గత కొన్ని సంవత్సరాలుగా ముఖంపాడు వెళ్లేరోడ్డు వేయమని జిల్లా అధికారులకు గత ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. నిన్న కురిసిన వర్షానికి ముఖంపాడు గ్రామానికి ప్రగడ వారానికి రాకపోకలు లేక గ్రామస్తులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు గ్రామస్తులకు మోకాళ్ళ లోతు నీరు రావడంతో పాఠశాలలకు బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు తమ వేదనను తెలియపరుస్తున్నారు. రోడ్డు చుట్టూ మట్టి దెబ్బలు వేసి నీరు వెళ్లకుండా చేస్తున్న వైనం ఫలాలనుంచి సరిగా రావడంతో పెరుగుతున్న వరద నీరు నీటినిర్బంధంలో ముఖంపాడు గ్రామ ప్రజలు, ఇంకా పెరిగితే అత్యవసర పరిస్థితుల్లో కూడా బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొందని ఆ మట్టి దెబ్బలను తీసి నీటి ప్రవాహాన్ని తగ్గించాలని అలాగే ముఖం పాడు గ్రామానికి రోడ్డు వేయాలని శాశ్వతంగా సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గారిని చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే గారిని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఎక్కడైనా మా గ్రామారోడ్డు మోక్షం కలిగేనా ఇదేనా అవస్థలో ఎదురుచూస్తున్న ఆ గ్రామప్రజానీకం ఇకనైనా అధికారులు సర్వ చేసుకుని రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపి మా గ్రామానికి రాకపోకలను నిలువరించకుండా చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నాణ్యతగా పనులు చేపట్టాలి

### జనసేన పార్టీ బద్వేల్ నియోజకవర్గం

## ఇంచార్జ్ బసవి రమేష్



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బసవి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ కాశినాయన మండలంలోని ఉప్పులురు పిట్టికుంట రెండు ఊర్లకు మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు నాసిరకంగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు నాశిరకం ఇసుక నాసిరకం కంకర నాసిరకం కడ్డీలు ప్రతి ఒక్కటి ఏది కూడా నాణ్యత లేకుండా వాడటం ఏమిటని జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు ఉద్దేశం కాంట్రాక్టర్ నీరు కారుస్తున్నారని మా పార్టీ ముఖ్య లక్ష్యం నాణ్యమైన పనులు చేయాలని ప్రజలకు పది కాలాలపాటు బ్రిడ్జి నిలబడాలని బ్రిడ్జి అనుమతి ఇవ్వడం జరిగింది దీనికి వ్యతిరేకంగా కాంట్రాక్టర్ రామ్మోహన్ రెడ్డి చేస్తున్నాడని ఇలానే చేస్తే ఒక్క రూపాయి బిల్లు కూడా రాకుండా అడ్డుకుంటామని ఇప్పటికైనా నాణ్యమైన పనిని చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన తెలిపారు దీనిపై ఒక పత్రిక విలేకరి %రాజు% నారాయణరెడ్డికి ఫోన్ చేసి జనసేన ఇంచార్జ్ రమేష్ గారు వచ్చారు కదా అని ఏఈ గారిని అడగగా వాళ్లు లెక్క కోసం వచ్చారులే వాళ్లతో ఏమైతది అని చెప్పడం జరిగింది దానిని విలేకరుల సమావేశంలో అడగగా ఏఈకి ఫోన్ చేసి అడిగాడు ఏఈ ని సమాధానం అడుగుతే మాట దాటవేస్తున్నాడు దానికి సమాధానం చెప్పడం లేదు దీనిపై సమగ్ర విచారణ జరిపించి నాణ్యమైన పనులు జరిపే అంతవరకు దీనిపై పోరాటం కొనసాగిస్తామన్నారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాశినాయన మండల అధ్యక్షులు పుల్లూరు ఖలీల్ భాషా, పోరుమామిళ్ల మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, తమ్మిశెట్టి రమణయ్య, శ్రీకాంత్, జమాలయ్యా, పవన్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగిరెడ్డి వెంకటరామిరెడ్డిని పరామర్శించిన....

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): బి. కోడూరు మండలం పెద్దపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని కొండంపల్లె గ్రామ వాస్తవ్యులైన వెంకటరామిరెడ్డి గారికి ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , యువ నాయకులు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వైద్యుల సూచనల ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటించి త్వరగా కోలుకోవాలని వారికి సూచించారు ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, సౌదరి సుబ్బారెడ్డి, గంగిరెడ్డి రామచంద్రారెడ్డి, సర్పంచ్ పీరయ్య, నాగ సుబ్బయ్య, బాబు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని ఫోటో ఎక్కడ
## స్వచంద్ర బ్యానర్ పై కానరాని ప్రధాని బొమ్మ

లేపాక్షి,, మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్






): ఆయనో ప్రధాన మంత్రి స్వచ్ఛ భారత్ పథకాన్ని ప్రారంంచింది అతను కానీ నేడు లేపాక్షి మండల కేంద్రం లో ఉన్న ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం బ్యానర్ లో ప్రధాన మంత్రి మోడీ బొమ్మ లేకపోవడం బాధాకరం విషయమని అదకారులకు ఆ మాత్రం జ్ఞానం లేకపోవడం సిగ్గు చేతని లేపాక్షి బీజేపీ మండల అధ్యక్షులు ఎం నరసింహ మూర్తి ద్వాజామెత్తారు ఈ మేరకు సోమవారం మండల కేంద్రం లో అధికారుల తీరు నిరసిస్తూ ఆందోళన చెపడతామని అన్నారు.

## యర్రగొండపాలెంలో బాబు షూరిటీ-
## మోసం గ్యారెంటీ రీకాల్ బాబు కార్యాక్రమంలో పాల్గొన్న
## ఎమ్మెల్యేతో పాటు జిల్లా నాయకులు రాష్ట్ర పరిశీలకులు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):యర్రగొండపాలెం పట్టణంలోని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం నుంచి బాబుష్యూరిటి మోసం గ్యారెంటీ రీకాల్ బాబు కార్యాక్రమానికి తరలివచ్చిన కార్యాకర్తలతో ర్యాలీ సాగింది , బస్టాండ్ సెంటర్ లోని వైఎస్సార్ విగ్రహనికి పూలమాలలు వేసీ ర్యాలీగా వినుకొండరోడ్డు లోని వైష్ణవి గార్డెన్ లో వైఎస్సార్ సీపీ బాబు షూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ సమావేశానికి భారీగా వైసీపీ కార్యకర్తలు హాజరయ్యారు. అయితే బస్టాండ్ సెంటర్ నుంచి వైష్ణవి కళ్యాణ మండపం వరకు రెండు కిలోమీటర్లమేరా కార్యాకర్తలు సాగారు స్ధానిక ఎమ్మెల్లే తాటి పర్తి చంద్రశెర్ తో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు భూచెపల్లి శివప్రసాదరెడ్డి , రాష్ట్ర పరిశీలకులు కారుమూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధికారప్రతినిధులు అరే శ్యామల జిల్లాపరిషత్ చైర్మన్ వెంకాయమ్మ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం జరింగింది, సమావేశానికి వచ్చిన జనం కళ్యాణ మండపంలో పట్టని పరిస్దితి ఎర్పడింది.సభను ఉద్దేశించి మాట్లాడిన వక్తలు చంద్రబాబు కూటమి ప్రభుత్వం రంభమోసమప్ప అంటూ ఎద్దేవ చేసారు. ఇది ముమ్మాటికి ప్రజలు గెలిపించిన ప్రభుత్వం కాదని ఈవీఎం ల ద్వారా గెలిచిన ప్రభుత్వమని పెర్కొన్నారు , దేశంలో ఈవీఎం ల చర్చ జరుగుతుందని ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలు ఈవీఎం, లధ్వారా గెలిచిన సుదర్శన్ నడుస్తుందనే చర్చ తీవ్రరూపంలో సాగుతుందని , అదే నిజమని నిర్ధారణ జరిగితే తుమ్మితే ఊడిపోయే ముక్కుసామేతనని వ్యాక్యనించారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా వచ్చిన ఆరే శ్యామలను చూసేందుకు , అమెతో ఫోటో దిగేందుకు కార్యాకర్తలు పోటీలు పడి ఎగబడటం గమనార్హం.

## రైతంగానికి ఎరువుల కొరత లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ కె వేట్రి సెల్వి



జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇన్చార్జ్ -జూలై 19 (శుభోదయం న్యూస్): జిల్లాలోని రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా చూడాలని, అదేసమయంలో ఎరువుల అక్రమ రవాణా ను అరికట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగు మందుల స్టాక్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువులు అమ్మే విధానంను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతాంగానికి సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయన్నారు. మోతాదుకు మించి ఎరువుల వినియోగం జరగకుండా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. నకిలీ ఎరువులు, పురుగు మందులు పై ప్రత్యేక నిఘా పెట్టాలని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మే వారిపై, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ చేసేవారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఎరువులు, పురమందుల నిల్వలను తెలియజేస్తూ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎరువుల పంపిణీని ఆధార్ అనుసంధానం ద్వారా, ఈ-పాస్ ద్వారా పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు. వ్యవసాయాధికారులు ఎరువులు దుకాణాలు, గోడౌన్లపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి, ఎరువుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పురుగు మందులు అమ్మే సమయంలో రైతుల పూర్తి వివరాలు తీసుకోవాలని, పురుగుమందులు ఇతర అవసరాలకు వినియోగించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖాధికారులు, సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు.

## ఇరానీ కాలనీ షికారి కాలనీలో తనిఖీలు చేపట్టిన వన్టౌన్ టు టౌన్ సిఐలు మనోహర్ ఏపీ మస్తాన్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై 20 (శుభోదయం న్యూస్) :ఇరానీ కాలనీ షికారి కాలనీ లలో శనివారం వన్టౌన్ సిఐ మనోహర్ టూ టౌన్ సిఐ ఏపీ మస్తాన్ తమ సిబ్బందితో తనిఖీలు చేశారు ఇందులో భాగంగా ఆరు ద్విచక్ర వాహనాలను సరైన ఆధారాలులేని కారణంగా సీజ్ చేశారు.

## బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్ దాతృత్వం పాఠశాలకు ఆర్వో ప్లాంట్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 20 (శుభోదయం న్యూస్) : బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ దిలీప్ కుమార్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు నల్లగొండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ఆర్వో ప్లాంటును ఆయన శనివారం బహుకరించారుమండలం నెలగొండ గ్రామంలోని మండల ప్రాథమిక



పాఠశాలలోని స్కూల్ పిల్లలు త్రాగునీటి కోసం గుంతకల్ బ్యాంక్ ఆఫ్ బరోడా 118వ ఫౌండేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్యాంక్ వారి సహకారంతో 15 వేల రూపాయలు ఆర్ఓ డిస్పోషర్ ప్లాంట్ ను ఉచితంగా స్కూలుకు ఇవ్వడం జరిగింది బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ దిలీప్ నెలగొండ గ్రామంలోని స్కూల్ కు వచ్చి స్వయంగా తన సిబ్బందితో స్కూల్ హెడ్మాస్టర్ హరి ప్రసాద్ రెడ్డి కి అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ మాట్లాడుతూ మా గ్రామానికి వచ్చి మా స్కూలుకు మీ వంతు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అదేవిధంగా మేనేజర్ దిలీప్ కి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ రాజేంద్ర కుమార్ సిబ్బంది బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ మధు, స్కూల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగసముద్రం శ్రీదేవి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై 20 (శుభోదయం న్యూస్) : జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా నాగసముద్రం శ్రీదేవి బిజెపి అధిష్టానం ఏమిచ్చింది ఈ మేరకు అధిష్టానం నుంచి తన కొత్తయని నాగసముద్రం శ్రీదేవి తెలిపారు భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా తొలి మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నన్ను ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కి మాజీ అధ్యక్ష సంధి రెడ్డి శ్రీనివాస్ కి రాష్ట్ర నాయకులు అంకాల్ రెడ్డి గకి వెంకటేశ్వర రెడ్డి కి చిరంజీవి రెడ్డికి దేవి రెడ్డి లక్ష్మీదేవి వసుంధర కి రత్నమయ్య కిరణ్ కుమార్ గౌడ్ కి చలపతి నా ఎన్నిక సహకరించిన స్థానిక ముఖ్య నాయకులు కొలిమి రామాంజనేయులు గారికి శేఖన్న గారికి హరిహరనాద్ కి రంగన్న కి మంజుల వెంకటేష్ గారికి పురంధర కి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేస్తున్నానుబిజెపి గుంటకల్ పట్టణ శాఖ న్యూటన్ అధ్యక్షులు వచ్చి సన్మానం చేసినందుకు వాసం రవిబాబు కి ధన్యవాదములు.

## వారణాసిలోఆధ్యాత్మిక యువజన శిఖరాగ్ర సమావేశం పాల్గొన్న ఆ నలుగురు సేవాసమితి సభ్యులు




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై 20 (శుభోదయం న్యూస్) : భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహించిన వారణాసిలోని రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఆధ్యాత్మిక యువజన శిఖరాగ్ర సమావేశానికి మేము హాజరయ్యాము. ఆ నలుగురు సేవా సమితి ఈ చొరవలో భాగమైనందుకు గర్వంగా ఉంది, ఇది 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సృష్టించడం మరియు యువతకు సాధికారత కల్పించడంపై అర్థవంతమైన చర్చలు ఆలోచనలకు ఈ సమావేశం ఒక వేదికను అందించింది ఈ సమావేశంలో యువజన క్రీడల మంత్రిత్వ శాఖమంత్రివర్యులు డాక్టర్. మనసుక్ మాండవీయ భారత సామాజిక న్యాయం సాధికార మంత్రివర్యులు వీరేంద్ర కుమార్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు

## : మీటర్ రీడర్స్ చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలం ముంగమూరు కరెంట్ ఆఫీస్ వద్దశనివారంమీటర్ రీడర్స్ సమస్యలపరిష్కారం,ఛలోవిజయవాడకార్యక్రమాలపైఆసంఘంనేతల ఆద్వర్యెంలోకార్యాచరణప్రణాలికాసమావేశంనిర్వహించడంజరిగినది. ఎఐటియూసీఅనుబంధవిద్యుత్ సంస్థలోనిసంఘాలు,మరియుమీటర్ రీడర్స్ యూనియన్ ఆధ్వర్యంలోజూలై21నజరిగేచలో విజయవాడకార్యక్రమంఆయాసంగాలఉద్యోగులందరూకలిసివిజయవాడరామవరపాడురింగ్ రోడ్ నుండివిద్యుత్ సౌదావరకునిర్వహించేర్యాలీజయప్రదంచేయాలనితీర్మానించారు. స్మార్ట్ మీటర్లబిగింపు జరుగుతున్ననేపథ్యంలోమీటర్ రీడర్స్ అందరికిసంస్థలోనే ప్రత్యామ్నాయఉపాధికల్పించాలనిషిఫ్ట్ ఆపరేటర్స్, పోల్ టు పోల్, ఫీల్డ్ అసిస్టెంట్, బ్రేక్ డౌన్ గ్యాంగ్ సిబ్బంది, అటెండర్ ,వాచ్మెన్, డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్ లాంటి పోస్టులలో మీటర్ రీడర్లుఅందరినినియమించాలని.మీటర్ రీడర్స్ అందరికీ ఎస్క్రో అకౌంట్ ద్వారావేతనాలు చెల్లించాలన్నడిమాండ్లతో కూడినవినతిపత్రాన్నిప్రభుత్వానికిఅందించనున్నామన్నారు.పైకార్యక్రమంలోమీటర్ రీడర్స్ బత్తులరవిచంద్ర,పెంచలప్రసాద్, కిరణ్ కుమార్, దాసరిశివ,షిఫ్ట్ ఆపరేటర్ లోకేష్ పాల్గొన్నారు.

## ప్రతి వినియోగ దారులు పియంజేజేవై, పియం యస్ బి వై చేసుకొని ఇన్సూరెన్స్ పొందండి యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి



తనకల్లు,రిపోర్టర్ రవీంద్ర, (శుభోదయం న్యూస్ ):తనకల్లు మండల పరిధిలోని యూనియన్ బ్యాంకు బాలసముద్రం బ్రాంచ్ కొక్కంటి క్రాస్ లో యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజకోసం ప్రధానమంత్రి జీవన భీమ యోజన, ప్రధానమంత్రి భీమ సురక్ష యోజన వంటి ఇన్సూరెన్స్ పథకాలు ప్రవేశపెట్టినారు అని అన్నారు. కావున అకౌంట్ కలిగిన ప్రతి లబ్ధిదారులు పియం జే జే వై, పియం యస్ బి వై వంటి ఇన్సూరెన్స్ చేయించు కొని ప్రమాద భీమ పొందవచ్చు అని అన్నారు.గతం లో కూడా పియం జే జే వై, పియం యస్ బి వై ఇన్సూరెన్స్ లు చేయింకొని మరణించిన లబ్ధిదారులు కు రెండు లక్షల రూపాయలు ప్రమాద భీమ అందించడం జరిగిందన్నారు. కావున ప్రతి అకౌంట్ హెూల్డర్ తప్పకుండ పియం జే జే బి వై, పియం యస్ బి వై లు చేయించుకోవాలని ఈ సువర్ణ అవకాశం మా బ్యాంకు వినియోగదారులు తప్పక వినియోగించుకోలని మేనేజర్ కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్స్ మన్సూర్, నవీన్, విషువర్ధన్ రెడ్డి, సాయి తేజ రెడ్డి, బాబ్జాన్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు గోపీనాథ్ విరాళం



తనకల్లు, రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ట కొరకు గౌనోరీ గోపీనాథ్ అక్షరాల 5016 /-విరాళం అందించారు.ఈ మొత్తాన్ని అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులకు అందజేశారు. గోపి నాథ్ మాట్లాడుతూడా? బి. ఆర్. అంబేద్కర్ ప్రత్యేక ఉప సంఘాలందించిన అంశాల ఆధారంగా రూపొందించ బడిన పూర్తి పాఠం ఆమోదం కోసం రాజ్యాంగ సభకు సమర్పించబడింది. రాజ్యాంగ రచన ఆషామాషీ పని కాదు. అతి క్లిష్టమయిన ప్రక్రియ. విశాల దృక్పథం, అత్యధిక మేధాసంపత్తి, రాజకీయ పరిణతి మొదలయినవెన్నో ఉండాలి.అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె.యమ్. మున్షీ, యస్. గోపాలస్వామి అయ్యంగార్, మహమద్ షాదుల్లా, ఎస్. మాధవ్ మీనన్, డి.పి. ఖైతాన్ వంటి ప్రముఖులు సభ్యులుగా ఉన్న ఆ సంఘానికి అంబేద్కర్ అధ్యక్షుడుగా... 1948 నాటికి రాజ్యాంగ ముసాయిదా సిద్ధమయింది.ప్రజాభిప్రాయం కోసం ప్రతులు పత్రికలకు విడుదల చేయబడ్డాయి. దేశంలోని ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశాక 1948 నవంబర్ 4న రాజ్యాంగ సభలో ముసాయిదాపై చర్చ మొదలయింది. అవసరమయిన మార్పులూ, చేర్పులూ చేశా తుదిరూపాన్ని ఆమోదం కోసం అంబేద్కర్ సభలో ప్రవేశపెట్టాడు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కారం ఏజెండాగా పనిచేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ఎనికెపాడు గ్రామంలోని ఎస్ఆర్కె ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం సాయంత్రం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, అర్జీలు స్వీకరించి వాటిని సంబంధిత అధికారులకు పంపించి వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ప్రజావేదికలు ఏర్పాటుచేసి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అన్నవరం నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ అంశంలో ఇప్పటికే ప్రభుత్వంతో మాట్లాడానని త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని యార్లగడ్డ హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. మల్లవల్లి, వీరపనేని గూడెం పారిశ్రామిక వాడల్లో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రోత్సాహాల వల్ల హైటెక్ సిటీ లోను పెద్దసంఖ్యలో ఐటీ సంస్థలు వస్తున్నాయని తద్వారా ఐటీ చదివిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డల చిన్న రామారావు, రాష్ట్ర నాయకులు గుడవల్లి నరసయ్య, పొదిలి లలిత, కోనేరు సందీప్, సర్నాల బాలాజీ, పరుచూరి నరేష్, నాభిగాని కొండ, నెక్కటి శ్రీదేవి, జనసేన నాయకులు పొదిలి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు......

## : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి




నూజివీడు (శుభోదయం న్యూస్ ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దాయి కుంట గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర నిర్వహించాలని, విద్యార్థులను, ప్రజలను, అవగాహన పెంపొందించే అందుకు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ, గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వ్యతిరేకంగా, మొక్కలు పెంచాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మంచి ఆరోగ్య వాతావరణాన్ని పెంపొంది ంచుకో విద్యార్థులు నినాదాలతో నిర్వహించడమైనది

## వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా బొట్లా రామారావుని నియామకం



ఒంగోలు, శుభోదయం న్యూస్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గా బొట్లా రామారావుని నియమించారు.

ఈ సందర్భంగా బొట్లా రామారావు మాట్లాడుచూఈ నియామకం చేసిన వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రివర్యులు శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీ కారుమూరి నాగేశ్వర రావుకి, ఎంపీ శ్రీ వైవీ సుబ్బారెడ్డికి, సజ్జల రామకృష్ణా రెడ్డికి, చెవిరెడ్డి భాస్కరరెడ్డికి, జిల్లా అధ్యక్షులు శ్రీ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి, మాజీ మంత్రి వర్యులు, కొండపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కి, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డికి యావన్మంది వైఎస్సార్సీపీ లోని హితులు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన జగనన్నను మరలా ముఖ్యమంత్రి ని చేసే వరకు పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, వైసీపీ కార్యకర్తలలో ఒక్కడిగా మమేకమై మంచి ఫలితాలు సాధించే విధంగా పనిచేస్తానని అన్నారు.

## సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న కె.ఎల్.యు పరిశోధనా విద్యార్థిని శ్రేయ



గుంటూరు, జూలై 19, (శుభోదయం న్యూస్): కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల ఔషధాలు తయారు చేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా - రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. తన థీసిస్‌కు గాను కె.ఎల్.యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనంకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు.గుంటూరుకు చెందిన మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ విప్ లింగంశెట్టి ఈశ్వరరావు మనమరాలు చి.శ్రేయ... పారిశ్రామికవేత్త కొసనం రామారావు - శ్రీమతి భారతి దంపతుల కుమార్తె కావడం విశేషం.

## తెలుగుదేశం పార్టీ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల పట్నంలోని పాత పోస్ట్ ఆఫీస్ బజార్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరి క్షన్ బాబు పాల్గొని శనివారం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం ఉచిత గ్యాస్ విద్యార్థులకు యూనిఫాం టెస్ట్ బుక్స్ పింఛన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు దోర్నాల మండల టిడిపి కన్వీనర్ ఏరువ మల్లికార్జున్ రెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగు ఉపాధ్యక్షుడు షేక్ మాబు వల్లభనేని కాశయ్య న్యాయవాది. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి ఎస్సీ నాయకులు జెడి లక్ష్మయ్య వెంకటేశ్వర్లు( చంటి) ఒంగోలు పార్లమెంటు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి పసుపు సైనికుడు ఈదర మల్లయ్య దోర్నాల మండల డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు దేసు నాగేంద్రబాబు భాష. బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ షేక్ కాసిం పేరా బిజెపి మండల మాజీ అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి షేక్ మంజు క డిమెట్ల శ్రీనివాస యాదవ్ పొందుగుల రామిరెడ్డి బోళ్ల బాలకృష్ణ కొప్పుల సుబ్బారెడ్డి ఈ దేవయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు స్వచ్ఛ గన్నవరం కోసం కృషి చేయాలి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా గన్నవరం నియోజకవర్గంలో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ప్రాంగణంలో స్థానిక అధికారులతో కలిసి ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల ఆరోగ్య సమస్యలు పెద్ద ఎత్తున తలెత్తుతున్నట్లు ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కలిగి ఉండాలని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. ఈసారి 'ప్లాస్టిక్ కాలుష్యం నివారణ' థీమ్ ను ఎంచుకోవడం జరిగిందని అన్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు.అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు టీబీ ముక్త భారత అభియాన్ ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ కార్యక్రమం పై ప్రజలకు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ శ్రీమతి శ్రీదేవి మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డెవలప్మెంట్ ఇన్చార్జి ప్రసాద్ మరియు టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం పై గౌరవ శాసనసభ్యులు ఈ క్షయ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఇది ఒక అంటువ్యాధి అని ఏ వ్యక్తికైనా రెండు వారాల నుంచి దగ్గు జ్వరం రావడం చాతిలో నొప్పి సాయంత్రం పూట చెమట పట్టటం ఒక్కొక్కసారి దగ్గినప్పుడు రక్తం పడటం ఆకలి మందగించడం శరీరం క్రమేపి బరువు కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయి వీటిలో ఏ ఒక్క లక్షణం కనిపించిన స్థానిక గన్నవరం గవర్నమెంట్ హాస్పిటల్లోని ల్యాబ్ నందు ఉచిత కళ్లపరీక్ష ద్వారా వ్యాధి నిర్ధారణ చేసుకుని ఏమైనా క్షయ వ్యాధి లక్షణాలు కనబడినట్లయితే కళ్ళేపరీక్ష పాజిటివ్ అయినట్లయితే వారిని క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించి వారికి పూర్తి కాల చికిత్స ఆరు నెలల పాటు నాలుగు రకాల మందులతో పూర్తిగా వ్యాధిని తగ్గించవచ్చు. వ్యాధిగ్రస్తునకు ఆరు నెలల మందులతో పాటు నిక్షయ పోషణ యోజన కింద ప్రభుత్వం నెలకు ?1000 చొప్పున ఆరు నెలలు పాటు 6000 రూపాయలు మంచి పోషకాహారం నిమిత్తం వ్యాధి తొందరగా తగ్గే విధంగా సహకరించుట కోసం ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, బోడపాటి రవికుమార్, ఆసుపత్రి అభివృద్ధి మండలి కమిటీ సభ్యులు బుస్సే నాగప్రసాద్, గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, మేడేపల్లి రమ, క్లస్టర్ ఇన్చార్జీలు అన్ని హరికృష్ణ తులిమెల్లి ఝాన్సీ రాణి, కాసర్నేని రంగబాబు, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, తంగిరాల శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ పాలడుగు మల్లికార్జునరావు, బండి భాస్కర్, బడుగు ఝాన్సీ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన తనకల్లు మార్కెట్ యార్డు చైర్మన్



తనకల్లు రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్ ): తనకల్లు మండలం పరాకు వాండ్ల పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ భూక్య చంద్రకళ భర్త భూక్య జయకుమార్ నూతనంగా మార్కెట్ చైర్మన్ గా నియమించినందుకు గౌరవ నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కి శనివారం శుభాకాంక్షలు చెప్పడం జరిగినది. మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ:-నాకు అరుదైన అవకాశం కల్పించిన మా దైవం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని, బాధ్యధగా ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గిరిజన సోదరులు పాల్గొనడం జరిగినది.దీనికి సహకరించిన తనకళ్ళు అలాగే నల్లచెరువు తెలుగుదేశం పార్టీ నాయకులకి ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి నా యొక్క ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపి బలంగా ఉంది



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూలై -19:బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు ఆదేశాల మేరకు. జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించబడింది. జిల్లా కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే యెండాల లక్ష్మీనారాయణ. పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు నేతకాని వెంకటేష్,. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్. జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి. బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ గోమాస శ్రీనివాస్. పాల్గొన్నారు. దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా ఈ కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనుకూల వాతావరణం ఉంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, జడ్పిటిసి సీట్ల కైవసం చేసుకోవాలని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో విఫలల గూర్చి , కాంగ్రెస్ పార్టీ ఇచ్చి అమలు చేయని హామీల పైన ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈసారి బీజేపీని కోరుకుంటున్నారనీ స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామగ్రామాన ,కాంగ్రెస్ - బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి.కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను, వారసత్వ రాజకీయాలను ప్రజలకు ఎత్తిచూపాలి.అలాగే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజెప్పాలి. ఈ కార్యశాల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు. సురేష్ రెడ్డి నారాయణరెడ్డి.రామగుండం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి. మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమవారం లావణ్య. తదితరులు పాల్గొన్నారు.**

## పిల్లల ప్రవర్తన పై దృష్టి పెట్టండి వాల్మీకి స్కూల్ అధినేత పవన్ కుమార్ రెడ్డి





తనకల్లు రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్) : మత్తు పదార్థాలకు పిల్లలు అలవాటు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని శ్రీ వాల్మీకి స్కూల్ అధినేత పవన్ కుమార్ రెడ్డి ,అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పిల్లలు అడిగారు కదా అని అడిగినంత డబ్బు ఇస్తున్నారు. ఆ డబ్బును వారు ఎలా ఖర్చు చేస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంటుందో కూడా దృష్టి పెట్టాలి అప్పుడప్పుడు పిల్లాడు చదువుతున్న స్కూల్ లేదా కళాశాలకు వెళ్లి పిల్లల చదువు వారి స్నేహితుల వివరాలు ఆరా తీయాలి తల్లిదండ్రులు పిల్లలతో రోజు కాసేపు సరదాగా మాట్లాడాలి, వారికి ఇష్టమైన రంగాలలో వారిని చదువుకోమని చెప్పాలి. సమయం దొరికినప్పుడల్లా తల్లిదండ్రులు పిల్లలతో గడపాలని ,ఒక స్నేహితుని లాగా పిల్లలతో అన్నీ పంచుకోవాలని వారు అన్నారు.

## వాహన తనిఖీలు చేసిన ఎస్ఐ - కాంతి కుమార్



నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మండలం కేంద్రంలోని సైదాపురం పోలీస్ స్టేషన్ ఎదుట మండల ఎస్ ఐ కాంతి కుమార్ తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవరైతే వాహనదారులు మోటార్ వాహన చట్టం ను అతిక్రమించి వాహనాలను నడుపుతున్న వ్యక్తులతో పాటు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఫైన్ లు విధించి వారికి కౌన్సిల్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనం యొక్క రికార్డులను కచ్చితంగా తమ వెంట తెచ్చుకోవాలని వాహనదారులకు సూచించారు. అలా కాకుండా వాహన చట్టాలను అతిక్రమించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సైదాపురం నందు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్య క్రమాన్ని డా". శ్రావణి. మరియు డా". జనార్ధన్. ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను శుభ్రపరచడం జరిగినది. డాక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం ప్రతి ఒక్కరూ పరిసరాలను. ఇంటి పరిసరాలను. వీధులను శుభ్రపరచినట్టయితే గ్రామీణ ప్రాంతాలు స్వచ్ఛంగా శుభ్రంగా ఉంటాయని దీనివలన మనము స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. సొరకాయలశెట్టి. హెల్త్ సూపర్వైజర్. జె. పద్మ. సిహెచ్. శ్రీనివాసులు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలి.....

ఆయిల్ ఫామ్ లో డ్రిప్ సౌకర్యం

యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



:రామగుండం:జూలై 19. ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడ ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువుల కొనుగోలు చేయాలని, ముందుగానే స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకుంటే వాటి పోషక విలువలు తగ్గిపోతాయని, దీనిపై వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 10% లక్ష్యం కూడా పూర్తి



చేయలేదని అన్నారు. రాబోయే రబీ సీజన్ లో పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చూడాలని, 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని, ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, సిద్దిపేట లో నూతన ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిందని మరో నెల రోజులలో ప్రారంభమవుతుందని అన్నారు.ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన రంగ నిర్మాణ కార్మికులు తెలంగాణ ప్రభుత్వం - కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డు పొందుటకు సంబంధిత పత్రాలు జత చేసి, మీసేవ ద్వారా అప్లై చేసుకోవాలి...

హేమలత సహాయ కార్మిక శాఖ అధికారి...

:రామగుండం:జూలై 19. పెద్దపల్లి జిల్లాలోని భవన రంగ నిర్మాణ కార్మికులకు భవన రంగ నిర్మాణ కార్మికుల చట్టం కింద నిర్దేశించిన పనులు చేసుకొను కార్మికులు, తెలంగాణ ప్రభుత్వం -కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డు పొందుటకు సంబంధిత పత్రాలు జత చేసి, మీసేవ ద్వారా రుసుము 110/ రూపాయలు చెల్లించి, అట్టి దరఖాస్తును కార్యాలయంలో అందించగలరని, కార్మిక శాఖ సహాయ అధికారి హేమలత తెలిపారు.ఇదివరకే లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికులు తెలంగాణ ప్రభుత్వం -కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందించబడుతున్న ప్రసూతి, వివాహ, కార్మికుని దహన సంస్కారాల కొరకు 30,000/- రూపాయలు, సాధారణ మరణము 1,00,000/- రూపాయలు, ప్రమాదవ శాత్తు మరణము 6,00,000/- రూపాయలు పొందాలని, దరఖాస్తులను సంబంధిత పత్రాలు జతచేసి, మీ సేవలో నిర్ణీత రుసుము చెల్లించి దరఖాస్తులను కార్యాలయంలో అందించగలరని, ఇట్టి ప్రక్రియలో ఎటువంటి మధ్యవర్తులను, ఏజెంట్లను, వదంతులు నమ్మరాదని తెలియ చేస్తున్నాం అని, భవన రంగ నిర్మాణ కార్మికుల చట్టం కింద నిర్దేశించిన పనులు చేసుకొను అర్హులైన కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందించబడుతున్న, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదని, సహాయ కార్మిక శాఖ అధికారి హేమలత ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వచ్ఛతకై, ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తాం



ండల పరిధిలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ లో విద్యార్థులచే ప్రధానోపాధ్యాయులు డి సరోజిని ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత కొరకు శ్రమదానం చేస్తామని, తోటి వారికి కూడా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలలపై ప్రత్యామ్నాయల వినియోగం" పై అవగాహన కల్పిస్తామని విద్యార్థులు ప్రమాణం చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ తాము నివసించే పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, సింగిల్ ప్లాస్టిక్ యూజ్ నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు.అందరు "స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్" కు తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ జె దేవభిక్షం, శ్రావణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోరు మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రి కి కృతజ్ఞతలు



: మండల కేంద్రంలో ని తిరుమలపూర్ గ్రామంలో అడగగానే బోర్లు మంజూరు చేపిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో శాలివాహన (కుమ్మరి )సంఘం నాయకులు, గౌడ సంఘం నాయకులు తిరుమలపూర్ మాజీ ఎంపీటీసీ మరియు,మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ గారు మంత్రి గారికి విన్నవించుకోగానే నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మంత్రి గారు నిత్యం కృషి చేస్తున్నారని,కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు.స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల ను గెలిపించాలని,బీజేపీ తోనే కేంద్ర ప్రభుత్వం తోనే అభివృద్ధి జరుగుతున్న విషయాన్ని ప్రజలు గమనించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్,జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,సీనియర్ నాయకులు తడగొండ అశోక్, బూత్ కమిటీ అధ్యక్షులు పెంచాల నరేష్,పాదం సాగర్, పాదం రవి శాలివాహన (కుమ్మరి)సంఘం నాయకులు గౌడ సంఘం పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి.....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం విద్యార్థుల ప్రమాణాల పెంపుకు,చేపట్టాల్సిన చర్యల పై సంబంధిత అధికారులు, హెడ్ మాస్టర్ లతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 9వ. తరగతి, 10వ. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం చదివి అర్థం చేసుకోవడం కేవలం 53 శాతం మాత్రమే చేయగలుగుతున్నారని, భాష అర్థం చేసుకోలేక పోతే మ్యాథ్స్, సైన్స్ వంటి పాఠ్యాంశాలు అర్థం చేసుకోలేరని , దీనిని హెడ్ మాస్టర్ లకు నోట్ చేసుకోవాలని, పిల్లలకు భాష పై కనీస పరిజ్ఞానం



పెరిగే విధంగా విస్తృతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. 9వ. తరగతి లో 31 శాతం విద్యార్థులకు మాత్రమే బేసిక్ మ్యాథ్స్ బాగా చేస్తున్నారని, రాష్ట్రంలో 40% ఉంటే మన దగ్గర ఇంకా తక్కువ ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గణిత ఉపాధ్యాయులతో హెడ్ మాస్టర్ లు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని, మన దగ్గర ఉన్న విద్యార్థులకు వినూత్న పద్ధతులలో విద్యాబ్యాసం నేర్పించాలని, ఇదే ఫలితాలు కొనసాగితే ఉపాధ్యాయులు సెలవు పై వెళ్ల వచ్చని కలెక్టర్ తెలిపారు. సైన్స్, సోషల్ సబ్జెక్టులలో కూడా మన దగ్గర 30% విద్యార్థులు మాత్రమే రాణిస్తున్నారని, ఇది చాలా ఆందోళనకరమైన అంశమని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ సంబంధించి ఉన్న పెండింగ్ ఇబ్బందులు వారం రోజులలో సెట్ చేసుకోవాలని, వారం రోజులలో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలోని హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులతో పాటు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్స్ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ సిలబస్ సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. స్టాఫ్ మీటింగ్ లలో అకాడమిక్ చర్చలు జరగాలని, ప్రతి నెల 25న. పాఠశాలలను ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి, విద్యార్థులు ప్రగతి సిలబస్ అమలు బోధన అభ్యాస ప్రక్రియపై సమీక్షించాలని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల ఐచ్ఛిక సెలవుల జాబితాను విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపించాలని, హై స్కూల్ మానిటరింగ్ మరింత పెరగాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 35 వ వార్డ్ లో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం

### ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విల్లూరి




: ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో పూర్ణ మార్కెట్ మరియు కేరళ భవన్ దుర్గాలమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను గురించి జీవీఎంసీ అధికారులతో 35వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబెర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగినది కార్యక్రమంలో వ్యాపారస్తులు పాల్గొని రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ నివారించేందుకు ప్రతి ఒక్కరు కూడా భాగస్తులు అవుతారు అని చెప్పి ప్రతిజ్ఞ చేయడం సాగినది కార్యక్రమంలో 35వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదుకు స్పందనగా రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ కందుల నాగరాజు



: విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలోని 32వ వార్డులో రోడ్డు మార్గంలో గుంతల వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదు చేయగా, ఆ విషయాన్ని గమనించిన జనసేన పార్టీ నాయకులు, స్థానిక కార్పొరేటర్ కందుల నాగరాజు వెంటనే స్పందించి అధికారులను సూచించి మరమ్మత్తు పనులను ప్రారంభించారు. పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తూ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ప్రజల పక్షాన నిరంతరం పని చేస్తున్న నాగరాజు ఈ చర్య స్థానికుల్లో సంతృప్తిని కలిగించింది. ఇది మాటల నేతకాదు మేటి మాస్ లీడర్.ప్రజల బాగోగులు అంటే ప్రాధాన్యం చెప్పే నాయకత్వానికి ఇది సజీవ ఉదాహరణ.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

- సమాజ మార్పు చదువుతోనే సాధ్యమవుతుంది.

- లాంగ్వేజ్ పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని, చదువుతోనే సమాజం మార్పు సాధ్యమవుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు , శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. చదువుతూనే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. చదువు వల్ల మనకు జ్ఞానం పెరుగుతుందని, గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని, వారి తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు పంపాలన్నారు. ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంతాలలో ప్రజలలో చైతన్యం రావడం జరిగిందన్నారు. గద్వాలలోని గురుకుల పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, మెడికల్ నర్సింగ్ కాలేజీలను తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని రకాల విద్య కోర్సులను గద్వాలలో తీసుకురావడం జరిగిందని తెలిపారు. హెల్పింగ్ హాండ్స్ వారు గద్వాల తాలూకాలోని పదో తరగతి విద్యార్థులకు లాంగ్వేజ్ మెటీరియల్ తయారుచేసి విద్యార్థులకు అందజేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నం సింహా రెడ్డి దంపతులు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, పూదూరు కృష్ణ, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్ బంగి సుదర్శన్, నాగులు యాదవ్, ఆలయ కమిటీ డైరెక్టర్ వెంకటేష్, రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణ, నాయకులు గోవిందు, కురుమన్న, ధర్మ నాయుడు, గంట రమేష్, అన్వర్ , మోబిన్, సంగాల నర్సింహులు రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, లక్ష్మన్న, నాగశంకర్, మధు, శంకర్, మోహన్ యాదవ్, వీరేష్, జిల్లా విద్యాధికారి, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే రోడ్డుపనులు ప్రారంభించాలి.

565 బైపాస్ రోడ్డు బాధితుల నిరసన.

జాతీయ రహదారి 565 పానగల్లు నుండి సాగర్ రోడ్డు వరకు 14 కిలోమీటర్ల బైపాస్ రోడ్డు లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే రోడ్డు పనులు ప్రారంభించాలని లి565 జాతీయ రహదారి భూ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సయ్యద్ హాశం, కో కన్వీనర్లు దోనాల నాగార్జున రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి లు కోరారు శనివారం గిరకబాయి గూడెం హౌసింగ్ బోర్డు మధ్యలో జాతీయ రహదారి 565 కాంట్రాక్టర్ క్యాంప్ ఆఫీస్ దగ్గర నిరసన తెలిపారు. క్యాంపు మేనేజర్ సత్యంతో పలు అంశాలు చర్చించడం జరిగింది. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వాసితులకు మంచి నష్టపరిహారం ఇప్పిస్తూ అందర్నీ సంతృప్తికరంగా మార్కెట్ రేటు కు అదనంగా ఇప్పిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కలెక్టర్ మంత్రి హామీ మేరకు సుమారు 14 కిలోమీటర్లు పరిధిలో 1250 మంది నిర్వాసితులు ఉన్నట్లు గుర్తించారని వారికి అందరికీ నష్టపరిహారం సంతృప్తికరంగా అందే వరకు రోడ్డు పనులు నిలిపివేయాలని కోరారు. బహిరంగ మార్కెట్లో చాలా విలువ కలిగిన భూములు కోల్పోతున్నామని రోడ్డు నిర్మాణానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని మాకు తగిన నష్టపరిహారం అందించి పనులు ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం ఆ భూములలో పంటలు వేసుకోవడం జరిగిందని, భూమి నష్టం తో పాటు పంట నష్టం కూడా జరగకుండా బాధితులందరికీ పూర్తి నష్టపరిహారం అందించే లోపు పంటలు కూడా పూర్తయితాయని ఆ తర్వాత రోడ్డుపనులు ప్రారంభించాలని కోరారు.మేనేజర్ సత్యం హామీ. రైతులందరికీ నష్టపరిహారం అందిన తరువాత రైతుల అనుమతితోనే రోడ్లు నిర్మాణం ప్రారంభిస్తామని అంతవరకు ఏ ఒక్క రైతు భూమిలో కూడా రోడ్డు వేయమని కాంట్రాక్టర్ క్యాంపు మేనేజర్ సత్యం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 565 జాతీయ రహదారి భూ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవ సలహాదారులు దండెంపల్లి సత్తయ్య, మాజీ కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్ రెడ్డి, కోశాధికారి కన్నయ్య, కమిటీ సభ్యులు బోజ్జ మహేష్, లింగారెడ్డి, ఊట్కూరి నారాయణరెడ్డి, యాదగిరిరెడ్డి, జగన్ నర్సిరెడ్డి కిరణ్ శ్రీనివాస్ రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి.

## స్వచ్ఛందంగా ఆక్రమణ నిర్మాణాలు తొలగించుకోవాలి .

మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ .

.నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న రోడ్ల విస్తరణలో ప్రజలు సహకరించి వారి యొక్క రోడ్డు ఆక్రమణ కట్టడాలు ఆస్తులను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ హమ్మద్ కోరారు .శనివారం బస్టాండ్ నుండి గొల్లగూడెం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను, మిర్యాలగూడ రోడ్లో జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ రోడ్డు విస్తరణలో కొన్ని కట్టడాలు తొలగించుకోకపోవడం వల్ల ఆలస్యం అవుతున్నాయని తెలిపారు .వాటిని యజమానులు రెండు రోజులలో తొలగించుకోవాలని నోటీసులు ఇవ్వడం జరిగింది. అవి తొలగిస్తేనే మరింత వేగవంతంగా పనులను పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా మిర్యాలగూడ రోడ్ లో టి యు ఎఫ్ ఐ డి సినిధులతో నిర్మిస్తున్న కల్వర్టు స్లాబ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులు ఆలస్యంగా జరుగుతున్నందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అనుకున్న ప్రకారంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు ఆయన వెంట, డిప్యూటీ ఈ.ఈ .అశోక్, ఏసీపి కృష్ణవేణి, టిపిఓ సుకన్య, టి పి బి ఓ ఆఫీఫ్ రెహ్మాన్ తదితరులున్నారు.

## 23న విద్యాసంస్థలు బందును జయప్రదం చేయండి.

## ఏఐఎస్ఎఫ్, మరియు ఎస్ఎఫ్ ఐ విద్యార్థి సంఘలు

రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న విద్యాసంస్థల బందు పిలుపు నిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్,ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పాల్గొని మాట్లాడారు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.బకాయి ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సుమేర్ కార్యదర్శి,శివశంకర్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ లుచ్చా, లఫంగ్గి, బట్టెబాజు అనే మాటలు మరోసారి మాట్లాడితే నాలిక చీరేస్తానంటూ కేటీఆర్ పై ఫైర్ అయ్యారు. గూగుల్లో కచరా అని సెర్చ్ చేస్తే కేటీఆర్ పేరే వస్తుందని, నీ అంత కచరా రాష్ట్రంలో ఎవరూ లేరని దుయ్యబట్టారు. చట్టాన్ని నమ్మి వచ్చిన వారిమి కాబట్టే మీ పాపాలకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేచి చూస్తున్నామని అన్నారు. మీ తప్పులకు జైలుకు పోయే రోజులు దగ్గర పడుతున్న క్రమంలో ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేస్తున్నావు. మీరు చేసిన పాపాలకు, దౌర్జన్యాలకు, దోచుకున్న డబ్బులకు పూర్తి ఆధారాలు ఉన్నాయని త్వరలో ముందుకు వస్తాయని అన్నారు. కెసిఆర్ హయాంలో పెద్ద పెద్ద రిపోర్టులను సైతం అవహేళన్ చేసిన దాఖలాలు ఉన్నాయి.మీ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన ఇరిగేషన్ అధికారుల ఇండ్లలో సోదాలు చేస్తే వందల కోట్ల విలువైన ఆస్తులు బయటకు వచ్చాయి.నిరసన తెలిపే స్వేచ్ఛకూడా లేకుండా చేసినవు. నీ అయ్యా వరంగల్ లో మూడు రోజులు ప్రగల్భాలు పలికిన మాటలు ప్రజలకు ఇంకా గుర్తున్నాయి. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు , మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తలేవా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు నీ కండ్లకు కనిపించడం లేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు, స్థాయి మరచి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పై నువ్వు మాట్లాడే భాష నీకంటే మాకు ఎక్కువ వస్తాయి. మేము భాష మాట్లాడితే బిడ్డా మీరు ఇక్కడ ఉండరు.ప్రశ్నించే మీడియా వారిని ఇతరులను టార్గెట్ చేస్తూ దాడులు చేస్తున్నారు.మీ అనైతిక నిర్ణయం వలన జిల్లాలను ముక్కలుగా చేయడం వలన ఈ రోజు ఉమ్మడి జిల్లాలో ఉన్న మేధావులు జిల్లాలను కలపాలని కోరుతున్నారు. అభివృద్ధి పేరుతో పదేళ్లు మోసం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ,అణగారిని వర్గాల అభివృద్ధి,అభ్యున్నతి కోసం పాటుపడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే 72 గంటల్లో అతి భారీ వర్షాలు

): తెలుగు రాష్ట్రాల్లో వరుణుడువిజృంభిస్తున్నాడు. శుక్రవారం భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలయమ యమయ్యాయి. ప్రధాన రహదారులు, కూడళ్లు చెరువులు, కుంటలను తలపించాయి. పలుచోట్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చాలాచోట్ల మోకాలి లోతు వరద నీరు ప్రవహించింది. ప్రజలు గంటల కొద్దీ మెట్రో స్టేషన్ లు, ఫ్లైఓవర్ల కింద, పెట్రోల్ బంకుల వద్ద తలదాచుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఇక పలు కాలనీలలో చెట్టు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ మెటెరోలాజికల్ డిపార్ట్మెంట్